CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 86 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు మంగళవారం 2 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 86 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE TUE 2 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి
- సూపర్ సిక్స్‌ను కొంతమంది ఎగతాళి చేస్తే తాము సూపర్ హిట్ చేశామని వ్యాఖ్య
- తెలంగాణ సహా పొరుగు రాష్ట్రాల్లో అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలనే ఆకాంక్షతో తాను కోరితే ప్రజలు కూటమి అభ్యర్థులను 164 సీట్లలో గెలిపించి తమకు అపూర్వ మద్దతును అందించారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఇన్ని సీట్లు ఇవ్వడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను మరింత పెంచారని ఆయన పేర్కొన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో జరిగిన 'పేదల సేవలో' ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు సూపర్ సిక్స్‌ను ఎగతాళి చేశారని, అయితే ప్రజల మద్దతుతో దానిని సూపర్ హిట్ చేసి చూపించామని అన్నారు. గత 18 నెలల్లో పెన్షన్ల కోసమే రూ. 50,763 కోట్లు ఖర్చు చేశామని ఆయన వెల్లడించారు. సంక్షేమం కోసం దేశంలో ఎవరూ ఈ స్థాయిలో నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాలు కూడా ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదని ఆయన తెలిపారు.ప్రతి ఏడాది రూ. 33 వేల కోట్ల చొప్పున ఐదేళ్ల కూటమి ప్రభుత్వం హయాంలో రూ.1.65 లక్షల కోట్ల మేర వ్యయం చేస్తున్నామని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రతీ నెల 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 59 శాతం మంది మహిళలే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షన్లను ఎన్టీఆర్ ప్రారంభించగా, తమ ప్రభుత్వం వాటిని మరింత పెంచిందని ఆయన అన్నారు.గత పాలకులు పెన్షన్‌ను కేవలం రూ.250 మాత్రమే పెంచారని, కానీ కూటమి ప్రభుత్వం ఒకేసారి

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడతామని వ్యాఖ్య
- నటనతో కష్టపడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచన

**పెన్ పవర్ డెస్క్:**ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదేపదే చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఎన్డీయే కూటమి 15-20 ఏళ్లు అధికారంలో ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏలూరు జిల్లాలో 'పేదల సేవలో' ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,

వివరాలు 2లో..



బాపట్ల జిల్లాలో ఎగిసిపడుతున్న అలలు...

## పలు బీచ్ ల మూసివేత

- తీవ్ర వాయుగుండంగా బలహీనపడిన దిత్వా తుపాను
- బాపట్ల తీరంలో ఎగసిపడుతున్న అలలు
- వాడరేవులో సముద్రం ముందుకు రావడంతో బీచ్‌ల మూసివేత
- నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలకు జలమయమైన లోతట్టు ప్రాంతాలు

**పెన్ పవర్ డెస్క్:**దిత్వా తుపాను తీవ్ర వాయుగుండంగా బలహీనపడ ినప్పటికీ, తుపాను అవశేషం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అల్లకల్లోలంగా మారింది. ముఖ్యంగా బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం సముద్ర

వివరాలు 2లో..




## కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

- గుండ్లపాడు జంట హత్యల కేసులో కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కీలక పరిణామం
- విచారణకు పూర్తిగా సహకరిస్తానని వెల్లడించిన వెంకట్రామిరెడ్డి
- నిందితుడిని అదుపులోకి తీసుకోవాలని పోలీసులకు కోర్టు ఆదేశం
- ఇంకా లొంగిపోని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

వివరాలు 2లో..

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపులు
- రంగంలోకి దిగిన బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు
- ఇటీవలే కలెక్టరేట్, టీటీడీకి కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన వైనం



**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం సృష్టించాయి. నగరంలోని పలు హోటళ్లను లక్ష్యంగా చేసుకుని గుర్తు తెలియని వ్యక్తులు ఈమెయిల్స్ ద్వారా హెచ్చరికలు పంపారు. దీంతో హోటళ్ల యాజమాన్యాలు తీవ్ర ఆందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించాయి. వివరాల్లోకి వెళితే, తిరుపతిలోని కపిలతీర్థం సమీపంలో ఉన్న రెండు హోటళ్లకు బాంబు పెట్టినట్లు బెదిరింపు మెయిల్స్ అందాయి. ఈ సమాచారం అందుకున్న హోటళ్ల నిర్వాహకులు అప్రమత్తమై పోలీసులను ఆశ్రయించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో ఆయా హోటళ్లకు

వివరాలు 2లో..

## కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

### కీలక సమావేశాలకు డుమ్మా!



వివరాలు 2లో..

- వరుసగా రెండు కీలక సమావేశాలకు శశి థరూర్ గైర్హాజరు
- కాంగ్రెస్‌ను వీడతారంటూ ఊహాగానాల జోరు
- వచ్చే ఏడాది కేరళ ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యత

## విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం



- కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం
- హాజరైన ఎంపీ భరత్, ఎమ్మెల్యే రామకృష్ణబాబు
- రూ. 7 కోట్లతో గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణం

**పెన్ పవర్ డెస్క్:**విశాఖలో అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్మించిన గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభమైంది. సుమారు రూ. 7 కోట్ల నిధులతో ఈ గ్లాస్ బ్రిడ్జిని కైలాసగిరిపై నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ భరత్, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు.

వివరాలు 2లో..

## ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- శీతాకాల సమావేశాల తొలిరోజే మోదీపై విరుచుకుపడిన కాంగ్రెస్ అగ్రనేతలు
- గత 11 ఏళ్లుగా పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రభుత్వం కాలరాస్తోందని విమర్శ
- బిల్లులను చర్చ లేకుండానే బుల్డోజ్ చేస్తున్నారని ఆరోపణ
- మోదీ తీరు కపటత్వమంటూ జైరాం రమేశ్ ఫైర్



**పెన్ పవర్ డెస్క్:**పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. తొలిరోజే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీరుపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై చర్చ జరపకుండా, ప్రధాని మరోసారి 'నాటకానికి' తెరలేపారని ఆయన

వివరాలు 2లో..

## ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు...

## తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- ఢిల్లీ భూగర్భ జలాలపై సీజీడబ్ల్యూబీ తాజా నివేదిక హెచ్చరిక
- 15 శాతం నీటి నమూనాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం
- సీసం, నైట్రేట్, ఫ్లోరైడ్ వంటి ఇతర రసాయనాలు కూడా అధికం
- కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని నిపుణుల ఆందోళన



**పెన్ పవర్ డెస్క్:**దేశ రాజధాని ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగించేలా ఉంది. కేంద్ర భూగర్భ జల మండలి (%జ+ఔదీ%) 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది.యురేనియంతో పాటు నైట్రేట్, ఫ్లోరైడ్, సీసం (లెడ్) వంటి ఇతర విష రసాయనాలు కూడా అధిక మోతాదులో

వివరాలు 2లో..

## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు



- తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్
- ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిదని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు.

వివరాలు 2లో..

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

- 20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

వివరాలు 2లో..



## పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

### ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి హెచ్చరిక



- ఉచితాలు రాజకీయ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్య
- అప్పులు చేసి తాయిలాలు పంచడం భవిష్యత్ తరాలపై భారం
- ప్రధాని మోదీ సైతం ఇప్పుడు ఉచితాల బాట పట్టారని విమర్శ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వైసీపీ ఇంటర్నల్ డిస్కర్షన్: అంబటితో ప్రయోజనం ఏంటి ..?

పార్టీ తరఫున గళం వినిపించే నాయకుల ద్వారా ఆ పార్టీకి మేలు జరగాలి. కనీసంలో కనీసం ఓటు బ్యాంకు అయినా.. దక్కాలి. పోనీ.. కొత్త ఓటు బ్యాంకు లేకపోయినా.. రాకపోయినా.. ఉన్న దానినైనా కాపాడుకునే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో వైసీపీ నాయకులు కొందరు చేస్తున్న అతివిమర్శలు ఆ పార్టీకి శరాఘాతంగా మారుతున్నాయి. మాజీమంత్రి అంబటి రాంబాబు ఈ విషయంలో ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నారని.. వైసీపీ నాయకులే చెబుతున్నారు. అంబటి రాంబాబు చేస్తున్న వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల మాట ఎలా ఉన్నా.. పార్టీ ప్రస్థానం, పార్టీ గ్రాఫ్ దారుణంగా దెబ్బతింటున్నాయని నాయకులు చెబుతున్నారు. గత నెలలో ఆయన తిరుమల పర్యటనకు వెళ్లి వచ్చాక చేసిన వీడియో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులు వేసింది. ఇదేసమయంలో వైసీపీ హయాంలో తిరుమలను భ్రష్టు పట్టించారన్న చర్చ మరోసారి తెరమీదికి వచ్చింది. దీంతో సదరు వీడియో ను తొలగించాల్సి వచ్చింది. ఇక, రాజధాని అమరావతికి భూములు మరిన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. రాజధానిని కేవలం మునిసిపాలిటీగా కాదు.. మహానగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్న నేపథ్యంలో మరిన్ని భూములు అవసర మని చంద్రబాబు చెబుతున్నారు. అయితే.. దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటో చెప్పలేదు. వాస్తవానికి పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత.. మూడు రాజధానులను భుజాలపైకి ఎత్తుకున్నారు. దీంతో అమరావతి ఉద్యమం వచ్చింది వైసీపీ ఓటమికి ఇది ప్రధానంగా దారి తీసింది.

పోనీ.. ఆ తర్వాతైనా పార్టీలో మార్పు కనిపించాలి. ఇది ఎలా ఉన్నా.. మరోసారి అంబటి రాంబాబు అమరావతి పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "నా కర్మ కాకపోతే ఏపీకి అంతర్జాతీయ స్థాయి రాజధాని దేనికి?మనం అంత గొప్పా?మనకి ఢిల్లీ కంటే పెద్ద రాజధాని అవసరమా?తినడానికి తిండి లేదు కానీ మీసాలకు సంపెంగ నూనె కావాలంటే ఇదేగా?" అంటూ చాలా అవహేళనగా మాట్లాడారు. ఇది రాజధానిలోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు వచ్చింది. దీంతో పార్టీకి మరింత ఇబ్బంది తలెత్తింది. ఈ నేపథ్యంలో అంబటితో ప్రయోజనం ఏంటన్నది వైసీపీలో జరుగుతున్న చర్చ.

# కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు

పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ8 నిందితుడిగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి సోమవారం పల్నాడులోని స్థానిక కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు.
సోమవారం మధ్యాహ్నం ఒంటరిగా కోర్టుకు వచ్చిన వెంకట్రామిరెడ్డి, న్యాయమూర్తి ఎదుట లొంగిపోతున్నట్లు తెలిపారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూనే, దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేశారు. దీంతో, ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను
కోర్టు ఆదేశించింది. ఈ జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఏ8, ఏ9 నిందితులుగా ఉన్నారు. గతంలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందగా, దానిని పోలీసులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం రెండు రోజుల క్రితం వారి బెయిల్‌ను రద్దు చేసింది. రెండు వారాల్లోగా పోలీసుల ఎదుట లొంగిపోయి, విచారణకు సహకరించాలని ఆదేశించింది.
వెంకట్రామిరెడ్డి లొంగిపోయినప్పటికీ, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా లొంగిపోలేదు. సుప్రీంకోర్టు విధించిన గడువు ఇంకా ఉండటంతో ఆయన హైదరాబాద్ లేదా బెంగళూరులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.
ఈ ఏడాది మే నెలలో వెల్దుర్తి మండలం గుండ్లపాడులో టీడీపీకి చెందిన ఇద్దరు సోదరులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 10 మందిపై కేసు నమోదు కాగా, పిన్నెల్లి సోదరులు కూడా నిందితులుగా ఉన్నారు. వెంకట్రామిరెడ్డి లొంగుబాటుతో కేసు దర్యాప్తు వేగవంతం కానుంది.

# ఆ మాట చెప్పినందుకు ప్రజలు మాకు అనూహ్య మద్దతు ఇచ్చారు

- మొదటి పేజీ తరువాయి

రూ. 4 వేల పెన్షన్‌ను ప్రకటించి అమలు చేస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు కష్టపడవద్దనే ఉద్దేశంతో ఏడాదికి 3 నెలలు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు ధాన్యం విక్రయించిన ఐదారు గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామని అన్నారు.
స్త్రీ శక్తి ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటివరకు మహిళలు 25 కోట్ల ప్రయాణాలు చేశారని, దీనికి రూ.855 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వెల్లడించారు. 16,347 మందికి డీఎస్సీ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.
పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14 వేలు జమ చేశామని ఆయన అన్నారు. పంచసూత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టామని, ప్రతి రైతును కలిసి అవగాహన కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి రైతులకు నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితురాలికి భరోసా**

ఏలూరు జిల్లా, ఉంగుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపీనాథపట్నం గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న గుడ్ల నాగలక్ష్మికి పెన్షన్ అందించారు. తమ ఇంటికి ముఖ్యమంత్రి వస్తున్నారన్న సమాచారంతో నాగలక్ష్మి కొడుకు, కూతురు నాగపవన్, వాసవి చంద్రబాబుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. నాగపవన్, వాసవి చదువు వివరాలను గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న నాగలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. నాగలక్ష్మి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు శశి థరూర్ గుడ్ బై చెప్పనున్నారా?

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్‌కు, పార్టీ అధిష్ఠానానికి మధ్య విభేదాలు తారస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. పార్టీ నిర్వహించిన రెండు కీలక సమావేశాలకు ఆయన వరుసగా గైర్హాజరు కావడంతో, ఆయన కాంగ్రెస్‌ను వీడతారనే ఊహాగానాలు తీవ్రమయ్యాయి. వచ్చే ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.
పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు సోనియా గాంధీ నివాసంలో నిన్న సాయంత్రం జరిగిన ఉన్నతస్థాయి సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా ముఖ్య నేతలందరూ ఈ భేటీలో పాల్గొన్నారు. తాను కేరళలో వృద్ధాప్యంలో ఉన్న తల్లితో ఉన్నందున సమావేశానికి రాలేకపోయానని థరూర్ మీడియాకు తెలిపారు. అయితే, నవంబర్ 18న జరిగిన మరో కీలక సమావేశానికి కూడా ఆయన అనారోగ్యం కారణంగా హాజరుకాలేదు. కానీ, అంతకుముందు రోజే ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన ఒక కార్యక్రమానికి ఆయన హాజరై, మోదీని ప్రశంసించడం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. గతంలో పార్టీ అధ్యక్ష పదవికి ఖర్గేపై పోటీ చేయడం, జీ-23 బృందంలో సభ్యుడిగా ఉండటం, పలు జాతీయ అంశాలపై పార్టీ వైఖరికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మాట్లాడటం వంటివి అధిష్ఠానానికి, థరూర్‌కు మధ్య దూరాన్ని పెంచాయి. "కొందరికి దేశం కన్నా మోదీనే ముఖ్యం" అని ఖర్గే చేసిన వ్యాఖ్యలు థరూర్‌ను ఉద్దేశించినవేనని భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, థరూర్ కాంగ్రెస్‌లో కొనసాగుతారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

# పోటాపోటీ ఉచితాలు దేశానికి ప్రమాదకరం

రాజకీయ పార్టీలు పోటాపోటీగా ప్రకటిస్తున్న ఉచిత పథకాల సంస్కృతిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉచిత హామీలు ఎన్నికల్లో గెలిపించవచ్చేమో గానీ, దేశాన్ని మాత్రం నిర్మించలేవని ఆయన స్పష్టం చేశారు. 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు 'రేవ్‌డీ కల్చర్' (ఉచితాల సంస్కృతి)ని తీవ్రంగా విమర్శించిన ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఇప్పుడు ఎన్నికల లాభాల కోసం అవే హామీలు ఇస్తున్నారని సుబ్బారావు ఎద్దేవా చేశారు. ఇది ఏదో ఒక పార్టీ వైఫల్యం కాదని, మొత్తం రాజకీయ వ్యవస్థలోనే పాతుకుపోయిన సమస్య అని ఆయన అభిప్రాయపడ్డారు. హామీలు నమ్మశక్యంగా లేనప్పుడు ప్రజలు వాటిని విశ్వసించడం మానేస్తారని పేర్కొన్నారు.
ప్రతి ఉచిత పథకం ఒక రాజకీయ వైఫల్యానికి అంగీకారమేనని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రజలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించలేకపోతున్నాం, అందుకే ఈ తాయిలాలతో సర్దుకుపోవాలి" అని నేతలు చెప్పడమే దీని అర్థమని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఉత్పాదకత పెంపు వంటి కీలక అంశాలపై చర్చ జరగడం లేదని, వాటి స్థానంలో నగదు బదిలీ హామీలపై చర్చ జరుగుతోందని విశ్లేషించారు.
ఈ ఉచితాల కోసం ప్రభుత్వాలు అప్పులు తీసుకురావడం మరింత ఆందోళన కలిగించే విషయమని, ఇది భవిష్యత్ తరాల పన్ను చెల్లింపుదారులపై భారం మోపడమేనని సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఆర్థిక దుస్సాహసాలను అడ్డుకోవాల్సిన ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని అన్నారు. పేదలకు వ్యతిరేకులుగా ముద్ర పడుతుందన్న భయంతో ఏ రాజకీయ పార్టీ కూడా ఉచితాలను విమర్శించే సాహసం చేయలేకపోతోందని పేర్కొన్నారు.

# బాపట్ల జిల్లాలో ఎగసిపడుతున్న అలలు... పలు బీచ్ ల మూసివేత

- మొదటి పేజీ తరువాయి

తీర ప్రాంతాల్లో అలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. వాడరేవు వద్ద సముద్రం దాదాపు 4 అడుగుల మేర ముందుకు చొచ్చుకు రావడంతో తీర ప్రాంత ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. అలల తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తమై వాడరేవు, రామాపురం, కటారివారిపాలెం, పొట్టి సుబ్బయ్యపాలెం బీచ్‌లను పూర్తిగా మూసివేశారు. తీర ప్రాంతాలకు వెళ్లే మార్గాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి, పర్యాటకులను, స్థానికులను అటువైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దిత్వా' తుపాను క్రమంగా బలహీనపడుతున్నప్పటికీ, దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలపై గణనీయంగా ఉంది. ఈ తుపాను ప్రస్తుతం చెన్నైకి 50 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని, రాబోయే 12 గంటల్లో వాయుగుండంగా బలహీనపడే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు తెలిపారు. అయినప్పటికీ, దీని ఫలితంగా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలతో పాటు దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాల్లో రాబోయే మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఆయన స్పష్టం చేశారు.

**నెల్లూరు జిల్లాలో విస్తారంగా వర్షాలు**

ఈ తుపాను కారణంగా నెల్లూరు జిల్లాలో సోమవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో జిల్లాలోని జనజీవనం స్తంభించింది. నగరంలోని అయ్యప్పగుడి వద్ద ప్రధాన రహదారి నీట మునగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తల్పగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కావలిలో అత్యధికంగా 13 సెంటీమీటర్ల
వర్షపాతం నమోదు కాగా, సంగం, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఆత్మకూరు వంటి పలు మండలాల్లోనూ కుండపోత వర్షం కురిసింది. ఇప్పటికే సోమశిల, కండలేరు జలాశయాలు నిండుకుండలా మారడంతో అధికారులు వరద నీటిని పెన్నా నదిలోకి విడుదల చేస్తున్నారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ప్రధాని మోదీనే పెద్ద నాటకాలరాయుడు

- మొదటి పేజీ తరువాయి

ఘాటుగా విమర్శించారు. పార్లమెంట్ సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధాని చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "గడిచిన 11 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను నిరంతరం కాలరాస్తోంది. ఇందుకు సంబంధించిన ఘటనల జాబితా చాలా పెద్దది" అని ఖర్గే ఆరోపించారు. గత వర్షాకాల సమావేశాల్లోనే దాదాపు 12 బిల్లులను హడావుడిగా ఆమోదించారని ఆయన గుర్తుచేశారు. కొన్ని బిల్లులను 15 నిమిషాల కన్నా తక్కువ సమయంలో, మరికొన్నింటిని అసలు చర్చ లేకుండానే పాస్ చేశారని విమర్శించారు. 'రైతు వ్యతిరేక నల్ల చట్టాలు', జీఎస్టీ, భారత పౌర భద్రతా నియమావళి వంటి వివాదాస్పద చట్టాలను పార్లమెంటులో బుల్డోజ్ చేశారని మండిపడ్డారు. మణిపూర్ హింసాకాండపై పార్లమెంటులో చర్చకు పట్టుబట్టినప్పుడు, విపక్షాలు అవిశ్వాస తీర్మానం పెట్టే వరకు ప్రధాని మౌనంగానే ఉన్నారని ఖర్గే దుయ్యబట్టారు. ప్రస్తుతం జరుగుతున్న 'ఎస్ఐఆర్' ప్రక్రియలో పనిభారం కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'ఓట్ల దొంగతనం' వంటి తీవ్రమైన అంశాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబడుతున్నామన్నారు. ఇకనైనా బీజేపీ దారి మళ్లించే నాటకాలకు స్వస్తి పలికి, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు, దేశ వనరుల దోపిడీ వంటి ప్రజా సమస్యలపై చర్చించాలని హితవు పలికారు. ఇదే అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ప్రధాని మోదీని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. "ప్రధాని ఎప్పుడూ పార్లమెంటుకు హాజరుకారు, విపక్షాలతో చర్చించరు. కానీ, ప్రతి సమావేశానికి ముందు పార్లమెంట్ బయట నిలబడి దేశానికి గొప్ప సందేశాలు ఇస్తారు. సభ సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని కోరతారు. ఇదంతా కపటత్వం కాదా?" అని ప్రశ్నించారు. పార్లమెంట్ సజావుగా నడవకపోతే దానికి పూర్తి బాధ్యత ప్రధాని మొండి వైఖరిదేనని స్పష్టం చేశారు. "అందరికంటే అతిపెద్ద నాటకాలరాయుడు ప్రధానే" అంటూ జైరాం రమేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల 19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు. కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జ్ ప్రారంభం

- మొదటి పేజీ తరువాయి

ఈ గ్లాస్ బ్రిడ్జ్ నిర్మాణానికి 40 ఎంఎం మందం కలిగిన ల్యామినేటెడ్ గాజును వినియోగించారు. ఈ గాజును జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నారు. గ్లాస్ బ్రిడ్జ్ ఒకేసారి 500 టన్నుల బరువు మోయగలదు. 250 కి.మీ. వేగంతో గాలులు వీచినా తట్టుకోగలదు. గ్లాస్ బ్రిడ్జ్ పైకి ఒకేసారి 40 మంది ఎక్కవచ్చు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ... పర్యాటకానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖను పర్యాటక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తట్టుకుని నిలబడేలా గ్లాస్ బ్రిడ్జిని నిర్మించామని తెలిపారు. కైలాసగిరిపై త్వరలోనే త్రిశూల్ ప్రాజెక్టును కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

# ఢిల్లీ నీళ్లలో యురేనియం మాత్రమే కాదు... తీవ్రస్థాయిలో విష పదార్థాలు!

- మొదటి పేజీ తరువాయి

ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది. దేశంలోనే అత్యధికంగా 9.3 శాతం నీటి నమూనాల్లో సీసం ఉన్న ప్రాంతంగా ఢిల్లీ నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వ్యవసాయంలో వాడే ఎరువులు, శుద్ధి చేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు భూమిలోకి ఇంకడం వల్లే నైట్రేట్, సీసం వంటివి నీటిలో కలుస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కలుషిత నీటిని దీర్ఘకాలం పాటు తాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకల బలహీనత, చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రజలు తమ ఇళ్లలోని బోరు నీటిని తప్పనిసరిగా పరీక్ష చేయించుకోవాలని, శుద్ధి చేయడానికి ఆర్వో వంటి అధునాతన ఫిల్టర్లను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా భూగర్భ జలాల వాడకంపై నియంత్రణ విధించి, కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

# పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది" అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన "పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న" అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

# తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

- మొదటి పేజీ తరువాయి

చేరుకున్నారు. అక్కడ తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. అయితే, అక్కడ ఎలాంటి బాంబులు లేకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కొన్ని రోజుల క్రితమే తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యాలయం, రైల్వే స్టేషన్‌కు కూడా ఇలాగే ఈమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అప్పుడు కూడా పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇప్పుడు మళ్లీ హోటళ్లను లక్ష్యంగా చేసుకోవడంతో ఇది ఆకతాయిల పనే అని పోలీసులు అనుమానిస్తున్నారు. వరుస ఘటనల నేపథ్యంలో ఈ మెయిల్స్ ఎక్కడి నుంచి వస్తున్నాయనే దానిపై పోలీసులు దృష్టి సారించారు.

# పవన్ కళ్యాణ్ పదేపదే చెబుతున్నట్లు జరగాలి

- మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం బాబాయిని గొడ్డలితో చంపి వేరే వారిపై నెపం నెట్టే నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. మంచి సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. 2047 స్వర్ణాంధ్ర ద్వారా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. తలసరి ఆదాయం రూ. 3 లక్షల నుంచి రూ. 58 లక్షలకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కొందరు నటనతో కష్టపడుతున్నట్లు కనిపిస్తారని, వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. తెలంగాణలో ప్రభుత్వం 10 ఎకరాల భూమిని వేలం వేస్తే రూ.1,350 కోట్ల రాబడి సమకూరిందని, ఇదంతా గతంలో తెలుగుదేశం హయాంలో జరిగిన అభివృద్ధి వల్లే సాధ్యమైందని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థ రూ.1.40 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిందని వెల్లడించారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సహా మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు వేసినట్లు చెప్పారు. అమరావతిని కూడా ఉద్యోగాల కల్పనకు కేంద్రంగా మార్చబోతున్నామని అన్నారు. మొదటి దశ పనులు 2028 నాటికి పూర్తవుతాయని తెలిపారు. గత పాలకుల ఐదేళ్ల హయాంలో అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు. గత ఐదేళ్ల పాలనకు, కూటమి 18 నెలల పాలనకు వ్యత్యాసం ఉందని అన్నారు. జనవరిలోగా రాష్ట్రంలో గుంతల రోడ్లన్నీ పూడ్చి బాగు చేస్తామని, అవసరమైతే కొత్త రహదారులు నిర్మిస్తామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవిని ప్రాజెక్టును తీసుకు వస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. జీవన ప్రమాణాలు పెరగాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. గంజాయిపై గత పాలకులు కఠినంగా వ్యవహరించలేదని ఆరోపించారు. గంజాయి డాన్‌గా మారిన ఒక మహిళ కూడా ఇప్పుడు బయటకు వచ్చారని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత ప్రమాదకరమో ఈ ఒక్క ఘటన చూస్తే అర్థమవుతుందని అన్నారు.
రైతులు డిమాండ్ ఆధారిత పంటలు వేసి ఎక్కువ ప్రయోజనం పొందాలని సూచించారు. సమీకృత వ్యవసాయ విధానాలను అవలంభించాలని అన్నారు. డ్రోన్ సాంకేతికతను వినియోగించి వ్యవసాయ వ్యయాన్ని తగ్గించుకుని, దిగుబడి పెంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆక్వా కల్చర్ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.850 కోట్లను భరిస్తోందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని రైతులకు సూచించారు. కొబ్బరి, కోకో, కాఫీ వంటి పంటలు ఉన్నాయని, కాబట్టి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, సుపరిపాలన, అభివృద్ధి ఇస్తామని మాట ఇచ్చి దానిని అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని వెల్లడించారు. ఇటీవల విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా వేలాది ఉద్యోగాలు వస్తాయని అన్నారు. ఏలూరు వంటి జిల్లాలకు పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలని అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూయర్ కింద చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. కొల్లేరులో ఉన్న సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని చంద్రబాబునాయుడు అన్నారు. 2027 గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లో నీటి ఎద్దడి సమస్య ఉండదని ఆయన అన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు చూడాలని అన్నారు. అనంతపురం జిల్లాకు నీళ్లు ఇవ్వడం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకున్నారని చంద్రబాబునాయుడు అన్నారు.

# నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1,96,327/-

సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1




జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం 1,96,327 రూపాయలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా జమ రూ.48,430/- లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా జమ రూ.22,620/- లు, శాశ్వత అన్నదాన పథకమునకు విరాళంలో 1.05,729/- లు స్వామి వారి పంచామృత అభిషేకం నకు విరాళములు రూ .16,548/- లు శ్రీ స్వామి వారికి శ్రీ పాద కానుకలు ద్వారా రూ.3,000/- లు, శాశ్వత అన్నదాన పథకమునకు సి ఎస్ పురం గ్రామానికి చెందిన పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి గోపమ్మ దంపతుల కుమారుడు వెంకట విజయ్ మోహన్ రెడ్డి నవ్య దీపికా మనవరాలు సాయి హర్షిత రూ.50,116/- లు సమర్పించినట్లు తెలిపారు.

పెన్ పవర్ ప్రకాశం



అటవీప్రాంతంలో
విచ్చలవిడిగా తవ్వకాలు
తెల్లరాయి వ్యాపారుల ఇష్టారాజ్యం
గుల్లవుతున్న రెవిన్యూ భూములు

# కోట్ల రూపాయల ఖాజానా మాయం..!

పీసీపల్లి ,పెన్ పవర్ డిసెంబర్ 1

మండలంలోని రెవిన్యూ భూములు అక్రమాలకు గురైపోతున్నాయి. అధికారులు మాటున కోట్ల రూపాయలు ఖజానా నష్టపోతుంది. రెవిన్యూ భూములతో పాటు కొండలు గుల్లవుతున్నాయి. మైనింగ్ అధికారులు దాడులు నామమాత్రం కావడంతో తెల్లరాయి అక్రమార్కుల మాటున మాయమైపోతుంది. ఈ తెల్లబంగారం (తెల్లరాయి) అక్ర మార్కులకు బంగారు కాసులు వర్షం కురిపిస్తుంది. ప్రభుత్వ, భూముల్లో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతూ, గ్రామాల్లో కొంత బీడు భూములను ఆ గ్రామంలోని బ్రోకర్ల ద్వారా లీజుకు తీసుకుని వారు చేసే అక్రమాలకు అడ్డుకట్ట గా ఉపయోగిస్తూ మిగతా భూముల్లో కూడా రాత్రి పగలు తేడా లేకుండా జేసీబీ, నల్లమందు సహాయంతో డ్రిల్లింగ్ మిషన్ లతో ఖనిజాన్ని మాయం చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఈ తెల్లబంగారం (తెల్లరాయి)ఎక్కువగా మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని గుంటూరు లింగన్నపాలెం గ్రామ సమీపంలో ఉన్న రెవిన్యూ, అటవీ ప్రాంతంలో ఎక్కువగా దొరుకుతుంది. ఎక్కువగా మాలకొండ అంటవీ ప్రాంతంలో కూడా ఈ తెల్ల బంగారు దొరుకుతుంది. ఈ



దోపిడీ పోరంబోకు భూముల్లో గత దశాబ్దాలుగా అక్రమాలు జరుగుతున్నా మైనింగ్ అధికారులు దాడులు నామమాత్రంగా ఉన్నాయి. ఈ వ్యాపారస్తులకు అడ్డు అదుపు లేకుండా పక్క గ్రామాల నుంచి కూలీలను తీసుకుని వచ్చి నల్లమందు పెట్టి భూమిలో నుంచి రాయిని బయటకు తీయించి దందాలకు పాల్పడుతున్నారని చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా అటువైపు సంబంధిత అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని పలు గ్రామాల్లోని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ తెల్లరాయి ఎక్కడ దొరుకుతుందో ముందుగా పక్క ప్లానింగ్ ప్రకారం అంచనా వేసి ఆ గ్రామాల్లోని కొంతమంది బ్రోకర్ల ద్వారా దీన్ని తరలిస్తుంటారు. అప్పుడప్పుడు గ్రామాల్లో మేకలు, గొర్రెలు కాపరులు సహకారంతో అక్కడ అధికారులు దాడులు చేసినట్లు పలువురు చెబుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన 1, 2 క్వారీలను అనుమతులను అదునుగా తీసుకుని మిగతా వారు లైసెన్స్ ఉన్న వారికీ కొంత డబ్బు ముట్ట చెప్పి దొంగ లైసెన్సు ద్వారా మాయం చేస్తున్నారు. ఇతర దేశాల్లో ఈ తెల్ల బంగారానికి (తెల్లరాయి) ఎక్కువగా గిరాకీ ఉంటుంది. ఈ బంగారానికి టన్ను 20 వేల నుండి 30 వేల పైగా ఉంటుందని చెబుతున్నారు. ఇక్కడ నుండి నెల్లూరు కృష్ణ పట్నం పోర్ట్ దగ్గర తరలించి, అక్కడ నుండి షిప్ ల సహాయంతో జపాన్, రష్యా ఇండోనేషియా, మలేసియా వంటి ఇతర దేశాలకు రవాణా జరుగుతుందని చెబుతున్నారు. అయితే ఆయా దేశాల వారు ఎక్కువగా ఈ తెల్ల బంగారాన్ని ఏ1,ఏ2 మరియు బి1, బి2 ఇలా గ్రేడింగ్ చేస్తారు. తర్వాత అందులో ని క్వాలిటీని తీసుకుని ఆట వస్తువులకు, గడియారాలు, గ్లాసులు, కెమికల్స్, గాజువస్తువులకు ఉపయోగిస్తారని తెలుస్తోంది. పూర్తి వివరాలతో రేపటి సంచికలో మీ ముందుకు.

# ఉలవపాడులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

### *నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు*

కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 1



ఎన్నికలకు ముందు చెప్పినట్లుగా, పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సంపూర్తి విశ్వాసంతో ఉన్నారని కందుకూరు శాసనస భ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కేవలం పింఛన్ల కోసం ప్రతి ఏటా బడ్జెట్లో సుమారు 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు. ఉలవపాడు మండలంలోని ఉలవపాడు గ్రామంలోని మసీదు ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లను ఎమ్మెల్యే నాగేశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు. స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, వారి యోగక్షేమాలు విచారిస్తూ, పింఛను నగదును అందజేశారు. ప్రతి నెల మొదటి రోజే 95 శాతం పింఛన్లను లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలు విషయంలో చంద్రబాబు నాయుడు ఎక్కడా రాజీ పడటం లేదని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లలో ఏడాదికి 250 చొప్పున మాత్రమే పింఛన్ పెంచారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులకు ఇచ్చే పింఛన్ మొత్తాన్ని ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచారని గుర్తు చేశారు. అలాగే దివ్యాంగులకు 6 వేలు, శాశ్వత వైకల్యం ఉన్నవారికి 15 వేలు పింఛన్ ఇస్తున్నామన్నారు. ఇంకా అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ కార్యక్రమాల అమలుపట్ల మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఎమ్మెల్యే గారు చెప్పారు. ప్రధానంగా ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు పట్టలేని ఆనందంతో ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, ఉలవపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరిబాబు, మండల మైనార్టీ అధ్యక్షుడు పటాన్ రాహుల్, ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జనియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్ల పంపిణీజ.... నియోజకవర్గ వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. లింగసముద్రం మండలం పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండలంలో మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు పట్టణంలో దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, ముచ్చు శ్రీనివాసరావు, కొండి కందుకూరు గ్రామంలో రెబ్బవరపు మాల్యాద్రి పందలపాడు లో గోచిపాతల మోషే తదితరులు పింఛన్ల పంపిణీ చేశారు.

## నేడు 132కేవీ కందుకూరులో ఒంగోలు ఫీడర్ కంట్రోల్, రిలే ప్యానెల్ రీప్లేస్మెంట్ పనులు

### 220కేవీ కందుకూరు నుండి నిరంతర విద్యుత్ సరఫరా.

### అనివార్య కారణాలవల్ల అంతరాయం ఏర్పడితే సహకరించగలరు.



కందుకూరు, పెన్ పవర్, డిసెంబరు 01:

నియోజకవర్గ కేంద్రమైన కందుకూరు 132/33 కేవీ సబ్ స్టేషన్ లో 132కేవీ ఒంగోలు ఫీడర్ కు సంబంధించి ఆధునీకరణలో భాగంగా నూతన కంట్రోల్ అండ్ రిలే ప్యానెల్ రీప్లేస్మెంట్ పనులు నేడు అనగా మంగళవారం 2వతేదీ ఉదయం 6.00 గంటల నుండి 20:00 గంటల వరకు జరుగునని స్థానిక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ మెయింటైనెన్స్ శోభారాణి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మెయింటినెన్స్ ఏఈ శోభారాణి మాట్లాడుతూ పైన తెలిపిన సమయంలో వినియోగదారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా 220కేవీ కందుకూరు సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా 132కేవీ కందుకూరు ఫీడర్ ద్వారా జరుగునన్నారు. అనివార్య కారణాల వల్ల 132 కేవీ కందుకూరు ఫీడర్ కు ఏదన్నా సమస్య ఉత్పన్నమయ్యి విద్యుత్ అంతరాయం కలిగినచో, వినియోగదారులు గమనించి, విద్యుత్ వారికి సహకరించగలరని ఏఈ/ మెయింటినెన్స్ కోరారు.

## మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 1:

ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యులు, కీర్తిశేషులు మాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఒంగోలులోని పివిఆర్ గ్రౌండ్స్ లో సోమవారం నిర్వహించారు. జిల్లాలోని మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, గొట్టిపాటి రవికుమార్ సహచర ఎమ్మెల్యేలతో కలిసి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుబ్బరామిరెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఇంటర్మీడియట్ చదువుకునే రోజుల్లోనే, మాగుంట సుబ్బరామిరెడ్డి కందుకూరు ప్రాంతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను దగ్గరగా చూశానని అన్నారు. ఆ రోజుల్లో కందుకూరు పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని, సుబ్బరామిరెడ్డి సొంత నిధులతో ఎన్నో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందించారని గుర్తు చేసుకున్నారు. కందుకూరు ప్రజలు ఇప్పటికీ సుబ్బరామిరెడ్డి మంచితనాన్ని చెప్పుకుంటూనే ఉన్నారని అన్నారు. కందుకూరు పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో కూడా కాలేజీలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. అలాగే సింగరాయకొండ చుట్టుపక్కల ఏర్పాటు చేసిన పరిశ్రమల ద్వారా కందుకూరు ప్రాంతంలో ఎంతోమందికి ఉపాధి కలిగిందని తెలిపారు. సుబ్బరామిరెడ్డి ఆశయాలను ప్రస్తుత ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి కొనసాగిస్తున్నారని, ప్రకాశం జిల్లా అంటేనే మాగుంట కుటుంబం అన్నట్లుగా ఉంటుందని వ్యాఖ్యానించారు.



# ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చర్చి నిర్మాణం

## అధికారులకు వినతిపత్రం ఇచ్చిన పల్నాటి చెన్నయ్య

కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 1

29 వ వార్డులో దూబగుంట గ్రామంలో చర్చి నిర్మాణం పేరుతో ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని నిలుపదల చేసి అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇవ్వాలని గ్రామానికి చెందిన పల్నాటి చెన్నయ్య అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ గ్రామంలోని 93 సర్వే నెంబర్ లో సుమారు 8 సెంట్ల భూమిని ఆక్రమించి గ్రామములో ఇప్పటికే మూడు చర్చిలు ఉన్నాయని, నాలుగో చర్చి ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నారని అన్నారు. ఈ చర్చి నిర్మాణంలో వాగును కూడా ఆక్రమించి దక్షిణ వైపు రోడ్డు ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని అన్నారు. ఇదే విషయమై సోమవారం సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, తహసిల్దార్ లావణ్య లకు వినతిపత్రం అందజేసినట్లు చెన్నయ్య తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న చర్చి




నిర్మాణాన్ని నిలుపుదల చేసి అంగన్వాడీ కేంద్ర భవనానికి ఆ స్థలాన్ని ఇవ్వవలసిందిగా చెన్నయ్య కోరారు.



### వితంతువు పెన్షన్ మంజూరు చేయించిన

# ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి ధన్యవాదాలు



కొమరోలు పెన్ పవర్, డిసెంబరు 1

కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామానికి చెందిన చెన్న కృష్ణమ్మ అనే వితంతువుకు కొత్త పెన్షన్ మంజూరు చేయించిన గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి చెన్న కృష్ణమ్మ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది. బాదినేని పల్లి గ్రామానికి చెందిన కుమార్ల చిన్న చిన్నయ్య గత నెల ఒకటవ తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు .సామాజిక పెన్షన్ పొందుతున్న చిన్నయ్య మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెన్షన్ నిలిచిపోయింది. దీనితో చిన్నయ్య కుటుంబం కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నది. సదరు సమాచారాన్ని ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కి, కొమరోలు మండల అధికారులకు తెలియజేశారు .అందుకు స్పందించిన ఎమ్మెల్యే అశోక రెడ్డి సిఫారసుల మేరకు అధికారులు కుమార్ల చిన్న చిన్నయ్య భార్య చెన్న కృష్ణమ్మకు విశాంతువు పెన్షన్ మంజూరు చేశారు. డిసెంబర్ మాసానికి సంబంధించిన పెన్షన్ 4000 రూపాయలను ఆ గ్రామ సచివాలయ సిబ్బంది , తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి తదితరులు చెన్న కృష్ణమ్మకు సోమవారం పంపిణీ చేశారు. తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయించి తన కుటుంబాన్ని ఆదుకున్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి, తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యేకు, అధికారులకు తెలిపి పెన్షన్ మంజూరు కు కృషిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డికి చెన్న కృష్ణమ్మ కుటుంబం ధన్యవాదాలు తెలిపింది. ఆ కార్యక్రమంలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల ఎల్లారెడ్డి ,ఎర్రిబోయిన మల్లికార్జున ,గట్టు బాలయ్య, వేమిరెడ్డి రాజారెడ్డి ,ఎర్రి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## వాడా వారి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో భోజన వసతి




సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1

మండలంలోని చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన వాడా వెంకటేశ్వర రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా సోమవారం కనిగిరి పట్టణంలోని వాసవి వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఆయన కుమారులు కనిగిరి ఫుడ్ ఇన్స్పెక్టర్ వాడా మనోహర్ రెడ్డి, వాడా అశోక్ రెడ్డి, కుమార్తె సరళ రెడ్డి కలిసి వృద్ధులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వాసవి వృద్ధాశ్రమం మేనేజర్ మాట్లాడుతూ వాడా వెంకటేశ్వర రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో సుఖసంతోషాలతో కలకాలం ఉండాలని భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు.

## కలెక్టర్ ను కలిసిన ముత్తుముల గిద్దలూరు నియోజకవర్గ సమస్యల పై వినతులు

గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 1

సామాజిక పెన్షన్ల పంపిణీలో లింగోజి పల్లిలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోకరెడ్డి పెన్షన్ల పంపిణీ అనంతరం నియోజకవర్గ సమస్యల వినతులతో నేరుగా ఒంగోలు వెళ్లి కలెక్టర్ భవన్ లో సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజాబాబును గిద్దలూరు శాసనసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, ఆసమస్యల పరిస్కారానికే నిధులు కేటాయించాలని కోరారు . గిద్దలూరు నియోజకవర్గం జిల్లాలో పడమటికీ చివరగా చాలా వెనుకబడిన ప్రాంతమని , మానియోజకవర్గం అభివృద్ధి కి నిధులు అవసరమని కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి నట్లు ఎమ్మెల్యే తెలిపారు.



# మత సామరస్యానికి ప్రతీక ఖాదర్ వలి స్వామి ఉరుసు

### హజరత్ ఖాదర్ వలి స్వామి ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 1**

గిద్దలూరు పట్టణం, పోరుమామిళ్ల రోడ్డులోని శ్రీ శ్రీ హజరత్ ఖాదర్ వలి స్వామి వారి 174 వ ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికీ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఆ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పై ఉండాలని ప్రార్ధించారు.శ్రీ ఖాదర్ వలి స్వామి మత సామరస్యానికి ప్రతీక యని , ఈస్వామిని సర్వమతాలవారు కొలవడం ఇక్కడి ప్రత్యేకత అన్నారు. స్వామి కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అని ప్రతి ఏడాది సమిఉరుసును అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశా వలి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, కౌన్సిలర్లు పెద్దవలి, లోక్కు రమేష్, బిల్లా రమేష్, గుడిసె బాషా, అహమ్మద్ బాషా, బద్రి బాషా, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బలిజ సేవ సంఘం అధ్యక్షుడుగా కమతం శ్రీనివాసులు



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 1**

గిద్దలూరు నియోజకవర్గం బలిజ సేవా సంఘ భవనంలో జరిగిన నూతన కమిటీలో అధ్యక్షుడుగా కమతం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గోనుగుంట్ల నరసింహారావు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గిద్దలూరు బలిజ సేవా సంఘం తరపున హాజరైన కాపు నాయకులు, సంఘ సభ్యులు వారికి సంఘం తరపున. శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుఫాన్ ప్రభావంతో వరి పంట కోయడం వాయిదా వేయండి

### రైతులకు వ్యవసాయ శాఖ విజ్ఞప్తి



**పెన్ పవర్, కంభం డిసెంబర్ 1:**

కంభం మండలంలోనితురిమెళ్ళ గ్రామంలోని వరి పొలాలను పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్. తుఫాన్ ప్రభావం ఇంకా 4 రోజులు ఉంటుందని వాతావరణ శాఖ తెలియజేస్తున్నందున రైతులందరూ ఎవరు కూడా వరి పంటను కోయకుండా వాయిదా వేయాలని సూచించారు. తొందరపడి రైతులు కోయ కుండా తుఫాన్ తగ్గిన తర్వాత మాత్రమే పంట కోతలు చేపట్టాలని తెలియజేశారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్, సిబ్బంది రైతులు ఉన్నారు .

# విద్యాలయ ఉపకులపతిని కలిసిన కదిరి పార్ధసారధి

**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1**

గుంటూరు లోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టర్ ఆర్. శారదా జయలక్ష్మి దేవి ని సోమవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ కదిరి పార్ధసారధి కలిశారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ దేవరాయ కళాశాల సెక్రటరీ,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి , జేసీ దివాకర్ రెడ్డి కళాశాల సెక్రటరీ జానికిరాంరెడ్డి, యన్ ఎస్ కళాశాల సెక్రటరీ చంద్రమౌళి, యర్రం నాయుడు కళాశాల సెక్రటరీ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# ద్విత్వా తుఫాను పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### ఎలాంటి విపత్కర సమస్యనైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి.

### ప్రాణ ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికల ప్రకారం ముందుకు సాగాలి.

### అధికారులకు మండల స్పెషల్ అధికారి ,ఒంగోలు ఆర్ఐఓ కె ఆంజనేయులు, ఎంపీడీవో సానికొమ్ము సత్యం సూచనలు సలహాలు.

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 1**

దిత్వ తుఫాను ప్రభావంతో కొమరోలు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు వీలుగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కొమరోలు మండలానికి స్పెషల్ అధికారిగా నియమించిన ఒంగోలు ఆర్ ఐ ఓ కె ఆంజనేయులు, కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యం అధికారులకు, వివిధ శాఖల సిబ్బందికి ఆదేశాలు ,పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ద్విత్వ తుఫాను ను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఒంగోలు ఆర్ ఐ ఓ కే ఆంజనేయులు కొమరోలు మండలానికి స్పెషల్ అధిక అధికారిగా నియమించారు.గత అక్టోబర్ లో సంభవించిన మోందా తుఫాను సందర్భంగా కొమరోలు మండలానికి స్పెషల్ అధికారిగా ఆర్ఐవో ఆంజనేయులును కలెక్టర్ నియమించారు .ఆ మేరకు ఆంజనేయులు కొమరోలు ఎంపీడీవో సానికొమ్ము సత్యంతో పాటు మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బందితో సమన్వయంగా పనిచేసి, వారికి ఎప్పటికప్పుడు పలు సూచనలు సలహాలు ఆదేశాలు ఇస్తూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చర్యలు తీసుకున్నారు. దీనితో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దిత్వ తుఫాను ప్రభావంతో కొమరోలు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా ఉండేందుకు వీలుగా సోమవారం కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో స్పెషల్ అధికారి ఆంజనేయులు, ఎంపీడీవో సత్యం మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఆ సందర్భంగా వారు అధికారులకు ,



సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు . మొందా తుఫాను సందర్భంగా తీసుకున్న ముందు జాగ్రత్తగా చర్యలనే, ద్విత్వ తుఫాను సందర్భంలో కూడా తీసుకొని కొమరోలు మండలంలోని అన్ని గ్రామాలలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడకుండా కృషి చేయాలని కోరారు .మనుషులకు, జంతువులకు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలన్నారు. దిత్వా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లుగా వాతావరణ శాఖ హెచ్చరించినందువల్ల, చెరువులు, వాగులు ,వంకలు పొంగిపొర్లే అవకాశాలు ఉంటాయని, అందువల్ల ప్రజలు రాకపోకలు సాగిస్తున్న రోడ్లకు అడ్డంగా ప్రవహించే వాగుల వద్ద సిబ్బందిని కాపలాగా ఉంచి, ప్రజలను సైతం అప్రమత్తం చేయాలని వారు సూచించారు. చెరువులకు గండ్లు పడే పరిస్థితులను ముందుగానే పసిగట్టి తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. శిథిలావస్థలో, పురాతన మట్టి మిద్దెలు, పూరి గుడిసెలు, తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేసి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వారు అధికారులను ఆదేశించారు. కొమరోలులోని తాసిల్దార్ కార్యాలయంలో మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి, అధికారులను సిబ్బంది నియమించామని అందువలన ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఎదురైన వెంటనే కంట్రోల్ రూమ్ లతోపాటు తమకు సమాచారం సకాలంలో అందిస్తూ ఉండాలని వారు ఆదేశించారు. మొంధా తుఫాను ప్రభావంతో కొమరోలు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు విపత్కర పరిస్థితి ఏర్పడనందువల్ల జిల్లా కలెక్టర్ కొమరోలు మండలంలోని అధికారులను, గ్రామ సచివాలయాల సిబ్బందితో పాటు పలు శాఖల సిబ్బందిని అభినందించారని వారు గుర్తు చేస్తూ, మొంధా తుఫాను సందర్భంగా నిర్వహించిన విధుల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ద్విత్వా తుఫాను ప్రభావంతో కొమరోలు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలను, జంతువులను ఆస్తిని కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉన్నందువల్ల అన్ని శాఖల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని వారు కోరారు. ఆ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ,వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ అక్రమాలపై విచారణ చేపట్టాలి

### - సిపిఎం డిమాండ్ - జిల్లా పీడీ కార్యాలయం అవినీతి కేంద్రం

**కలెక్టరేట్ ఒంగోలు , పెన్ పవర్ డిసెంబర్ 01**




ఒంగోలు నగరంలో మహిళా మార్ట్ పేరుతో భారీ స్థాయిలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, ప్రజల నుంచి వసూలు చేసిన మొత్తం డబ్బును సభ్యులకు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు సోమవారం నాడు ఆ పార్టీ నగర కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడారు.; సుందరయ్య భవనంలో జీ రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో; ఎస్కే బాబు, నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. మార్ట్ విషయంలో ప్రభుత్వం, జిల్లా అధికారుల నిర్లక్ష్యమే అవినీతి పెరగడానికి కారణమని పార్టీ తీవ్ర విమర్శలు చేశారు. 2022లో వైయస్సార్ ప్రభుత్వం మహిళా మార్ట్ పేరుతో పొదుపు సంఘాల సభ్యుల వద్ద నుండి ఒక్కొక్కరికి 150 రూపాయలు చొప్పున; 50 డివిజన్లలో కలిపి సుమారు రూ 55 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వారు ఆరోపించారు. అలాగే ఆర్పీల వద్ద నుంచి ఏసీ, ఫ్యాన్ లు ఏర్పాటు చేస్తామని చెప్పి ఒక్కొక్కరి నుంచి 3,000 రూపాయలు, మొత్తం 6 లక్షలు వసూలు చేశారన్నారు. మొత్తంగా 68 లక్షల రూపాయలు సేకరించినప్పటికీ, ప్రస్తుతం ఖాతాల్లో కేవలం 27 లక్షలు మాత్రమే ఉండటం భారీ గోల్‌మాల్‌కు నిదర్శనమని పార్టీ నాయకులు ఆరోపించారు. మార్ట్ ప్రారంభించిన తర్వాత వచ్చిన రూ 28 లక్షల ప్రాఫిట్, అలాగే ప్రాఫిట్ ఖాతాలోని మొత్తం సభ్యులకు చెల్లించకుండా అధికారులు దానిని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించినట్లు ఆర్పీలు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. జిల్లా అధికారులు 'మహిళా వికాసం' యాప్ పేరుతో లోన్లు మంజూరు చేయకుండా బ్యాంకర్లపై ఒత్తిడి తెచ్చి, సభ్యులు తమ అవసరాలకు లోన్లు పొందకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని సిపిఎం ఆరోపించారు. ఏదయినా అధికారి రిక్వెస్ట్ ఇవ్వాలంటే 3,000 రూపాయలు లంచం వసూలు చేస్తున్నారని, కొత్త ఆర్పీలు లాగిన్ అవ్వాలంటే వేల రూపాయలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. జిల్లా పీడీ కార్యాలయం అవినీతి కేంద్రంగా మారిపోయిందని, గత ప్రభుత్వ కాలంలో కూడా బోగస్ సంఘాలు సృష్టించి లక్షలాదిగా మోసాలు జరిగాయని; పేర్కొన్నారు. దర్యాప్తు పేరుతో నెలల తరబడి కాలం గడుపుతున్న అధికారులను సిపిఎం తీవ్రంగా దుయ్యబట్టారు. మహిళా మార్ట్ వ్యవహారంపై తక్షణమే ప్రత్యేక దర్యాప్తు చేపట్టి దోషులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సేకరించిన మొత్తం డబ్బును; సభ్యులకు వెంటనే రిఫండ్ చేయాలని పార్టీ డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఎన్ వీరాస్వామి, నగర నాయకులు ఎస్ డి హుస్సేన్, టి మహేష్, బివి రావు, జి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి నేతలు

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 1**

కొమరోలు మండలంలో సోమవారం నిర్వహించిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. డిసెంబర్ మాసానికి సంబంధించిన సామాజిక పెన్షన్ల కార్యక్రమం సోమవారం మండల వ్యాప్తంగా ఉదయం 7 గంటల నుంచి ముమ్మరంగా సాగింది. గ్రామ సచివాలయాల సిబ్బంది పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ఆ కార్యక్రమాలలో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు .కొమరోలు పట్టణంలో నిర్వహించిన సామాజిక పెన్షన్ల కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. తాటిచెర్ల పంచాయితీ తో పాటు మండలంలోని పలు గ్రామాలలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొని సామాజిక పెన్షన్ పంపిణీ చేశారు. కొమరోలు పంచాయతీలోని హనుమంత రాయిని పల్లె గ్రామంలో నిర్వహించిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు, గిద్దలూరు



మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ హసీనా పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. బాదినేని పల్లె పంచాయతీలో నిర్వహించిన పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో బాదినేని పల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు, యూనిట్ ఇన్చార్జి ముత్తుముల ఎల్లారెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఇక మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కూటమి పార్టీల నేతలు పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు సజావుగా సాగడం పట్ల లబ్ధిదారులు వర్షం వ్యక్తం చేశారు.

### శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి

# దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ డిసెంబర్ 1**

శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ సిహెచ్.అశోక్ కుమార్ రెడ్డి ఎంపీడీవో టీఎల్ ప్రసన్న దేవి సోమవారం ప్రారంభించారు. ఆలయ పూజారి పి. మల్లికార్జున శర్మ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గరపు మణికంఠ చంద్రశేఖర్ మాట్లాడుతూ. గత 25 సంవత్సరాల నుండి డిసెంబర్ 1 నుండి జనవరి 11వ తేదీ వరకు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. మాలాధారణ వేసే ప్రతి ఒక్క భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చని కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొగ్గవరపు మణికంఠ చంద్ర శేఖర్. ఉపాధ్యక్షులు గాదె బ్రహ్మానందరెడ్డి. బొగ్గవరపు. రమేష్. బండారు. సుబ్బనారాయణ. ప్రచార కార్యదర్శి రావి క్రింది రామారావు. అల్లు వెంకటరమణారెడ్డి. గురు స్వామి పొట్టి సాంబశివరావు. గురిజేపల్లి శ్రీనివాస చారి. పరుచూరి హరిబాబు. బొగ్గవరపు మనీశ్వర్. బీదర రామకృష్ణ శర్మ. లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ సభ్యులు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ భయంతో ముందుగానే వరి కోతలు

### డిసెంబర్ 5 వరకు వరి కోత వాయిదా వేయాలని రైతులకు సూచన




**త్రిపురాంతకం పెన్ పవర్ డిసెంబర్ 01**

త్రిపురాంతకం మండలం, వెల్లంపల్లి గ్రామంలో రైతులు సుమారు 20 నుంచి 30 ఎకరాలు వరి పంట కోత మొదలు పెట్టడం జరిగింది. ఆ రైతులందరినీ స్వయంగా మండల వ్యవసాయ అధికారి సంగమేశ్వర్ రెడ్డి మరియు తహసీల్దార్ శ్రీనివాస్ కలిసి రైతులతో మాట్లాడటం జరిగింది .దిత్వ తుఫాన్ హెచ్చరిక లు కారణంగా రైతులును కోత కోయడం 5 రోజులు పాటు వాయిదా వేసుకోమని చెప్పిన గాని, పంటని ఎందుకు ఇంత తొందరగా కోస్తున్నారని ప్రశ్నించగా తుఫాన్ హెచ్చరికలు ఉన్నందున భయాందోళనకు గురై పంట కోత మొదట ముందుగానే మొదలు పెట్టామని అలా పెట్టకపోతే పూర్తిగా నీళ్లలో మునిగిపోయి, మిషన్ కోతకు రాదనీ, కూలీల ద్వారా కోత ఎక్కువ అవుతుంది అని మరియు మరింత నష్టం వాటిల్లుతుందని భయం తో కోతలు మొదలుపెట్టినట్లుగా రైతులు చెప్పడం జరిగింది. రైతులకు ప్రభుత్వం వారి ఆదేశాలను వివరంగా వివరించి ఆ దాన్యమును రోడ్డు పైన అరబెట్టవద్దు అని, సేఫ్ గా వుండే గోడౌన్ నందు పెట్టుకోమని మండల వ్యవసాయ అధికారి గారు సూచించటం జరిగింది. వర్షాభావ పరిస్థితుల వల్ల దాన్యము కోత వాయిదా చేసుకోండి అని చెప్పటం జరిగింది.దిత్వ తూఫాన్ దృష్ట్యా ఎవ్వరు కూడా డిసెంబర్ 5 వరుకు పంటలు కొయ్యొద్దు అని తెలపటం జరిగింది. ఈ అవగాహనా కార్యక్రమం లో తహసీల్దార్ గారు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి




**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 1**

రాష్ట్రోపాధ్యాయ సంఘం రాచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాచర్ల అనుమలవీడు అనుమలపల్లి జేపీ చెరువు చోళవీడు ఆకవీడు గ్రామాలలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కే ఎర్రయ్య పాల్గొని ఉపాధ్యాయ సమస్యలను పాఠశాలల సమస్యలను తెలుసుకున్నారు. ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలని పెండింగ్లో ఉన్న డీఏ లను చెల్లించాలని పెండింగ్ బకాయిలకు రూట్ మ్యాప్ ప్రకటించాలని ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించడంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సరీస్ రూల్స్ పై ఆర్డినెన్స్ తెచ్చి ఉమ్మడి సీనియార్టీ ప్రకారం పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్నికోరారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు జోనల్ కన్వీనర్ ఎం బాల గురవయ్య మండల శాఖ అధ్యక్షులు గోళ్ళ శ్రీనివాసులు నాయకులు చంద్రమోహన్ రామకృష్ణ గోపాల్ ఎం రవి ప్రసాద్ ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ అంటువ్యాధి కాదు అంటించే వ్యాధి.. అవగాహనే అసలైన నివారణ..

## జన విజ్ఞానవేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి.



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్ 1**
ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారిని స్మరించుకోవడం, ఎయిడ్స్ వ్యాధికారక హెచ్ఐవి కి వ్యతిరేకంగా పోరాడడమే ఎయిడ్స్ దినోత్సవం లక్ష్యము అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని జనవిజ్ఞాన వేదిక పై ఆయన మాట్లాడుతూ నిజానికి మూడు దశాబ్దాల క్రితం ఎయిడ్స్ మాట వింటే గుండెల్లో వణుకు పుట్టేది. వ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి వ్యాపించే మార్గాలు, ఎయిడ్స్ వైరస్ ను నియంత్రించే ఏ ఆర్ టి మందుల ఆవిష్కరణతో ఈ భయం పోయిందనే చెప్పాలి. ఆస్తమా, మధుమేహం మాదిరిగా ఎయిడ్స్ కూడా ఒక దీర్ఘకాలిక వ్యాధి లాగా రూపాంతరం చెందడం గమనార్హం అన్నారు. ఎయిడ్స్అంటువ్యాధి కాదు. అంటించే వ్యాధి. అవగాహనే అసలైన నివారణ అన్నారు. ఎయిడ్స్ ఒకప్పుడు భయంకరమైన వ్యాధి.1980లో ఎయిడ్స్ వచ్చిన కొత్తలో ప్రపంచ ప్రజలు తీవ్రంగా భయపడ్డారు. ఇక యుగాంతం వచ్చేసినట్లే అనుకున్నారు. మొత్తం మానవాళిని ఈ వైరస్ కబళిస్తుందని అనుకున్నారు. అప్పట్లో ప్రభుత్వాలు సైతం.. ఎయిడ్స్పై ఎక్కువ ప్రచారం ఇచ్చాయి. అవి చూసి ప్రజలు వణికిపోయారు. కానీ కాలక్రమంలో.. ఎయిడ్స్ అనేది అప్రమత్తంగా లేని వారికి మాత్రమే సోకుతుందని తేలడంతో.. ఊపిరి పీల్చుకున్నారు. 2020లో జరిగిన అధ్యయనాల ప్రకారం హెచ్ఐవీ రోగుల్లో 40 శాతం మంది డిప్రెషన్తో బాధపడుతున్నారు. కొందరు ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. నిజానికి ఎయిడ్స్ ఉన్నా పెళ్లి చేసుకోవచ్చని రోగులు గుర్తించాలి. 2023 లెక్కల ప్రకారం 4కోట్ల మంది ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థఅంచనా.అయితే ఈ హెచ్ఐవీ సోకిన 4 కోట్ల మందిలో 90 లక్షల మందికి పైగా చికిత్స తీసుకోవడం లేదని ఆ అధ్యయనంలో వెల్లడైందన్నారు. ఈ కారణంగానే ఎయిడ్స్ రోగులు ప్రతీ నిమిషానికి ఒకరు మరణిస్తున్నట్లు సంచలన విషయాలను వెలువరించిందని. మరోవైపు.. 2004 లో 21 లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2023 లో 6.3 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే 2025 నాటికి ఈ సంఖ్యను 2.5 లక్షలకు తగ్గించాలని ప్రపంచ దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. ఎయిడ్స్పై అవగాహన పెంచడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి సారిగా 1988 లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది. అప్పటి నుంచీ ప్రతీ ఏడాదీ డిసెంబర్ 1వ తేదీని 'ప్రపంచ ఎయిడ్స్ దినం'గా పాటిస్తున్నామని,. ఈ ఏడాది ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని "అంతరాయాలను అధిగమించడం, ఎయిడ్స్ ప్రతిస్పందనను మార్చడం"అనే థీమ్ తో జరుపుతున్నారన్నారు. 1980నుండి అంటే నాలుగు దశాబ్దాల్లో శాస్త్రవేత్తలు ఈ వ్యాధిపై విజయం సాధించి చికిత్సను అందుబాటులోకి తెస్తున్నారు.అత్యంతాధునికమైన 'బ్రాడ్లీ న్యూట్రలైజింగ్ ఏంటీ బాడీస్' (బీఎన్ఏబీఎస్) చికిత్స త్వరలో క్షేత్ర స్థాయిలో అందుబాటులోకి వస్తుందన్నారు. మూడు లేక నాలుగు బీఎన్ఏబీఎస్ల ను కలిపి రోగి శరీరంలోకి పంపిస్తే అవి అన్ని రకాల హెచ్ఐవీ స్ట్రెయిన్స్నీ పూర్తిగా నిర్మూలిస్తాయని ప్రఖ్యాత మెడికల్ జర్నల్ 'నేచర్' ధ్రువీకరించిందన్నారు. 'న్యూ ఇంగ్లాండ్ జనరల్ ఆఫ్ మెడిసిన్'లో తాజాగా వెలువడిన పరిశోధన ఫలితాల ప్రకారం ఓకాబ్రియా ఇంజక్షన్ సంవత్సరానికి ఒకటి లేదా రెండు పర్యాయాలిస్తే హెచ్ఐవీ సమూలంగా నాశన మవుతుందని తేలిందన్నారు. హెచ్ఐవీని పూర్తిగా నయం చేయడానికి (సీఆర్ఐపీఆర్) 'క్లస్టర్డ్ రెగ్యులర్లీ ఇంటర్ స్పేస్డ్ షార్ట్ పాలింద్రోమిక్ రిపీట్స్' అని పిలువబడే జీన్ ఎడిటింగ్ విధానానికి అమెరికా 'ఫుడ్ అండ్ డ్రగ్ ఎడ్మినిస్ట్రేషన్' (ఎఫ్డీఏ) ఆమోదం తెలిపిందని. ఏంటీబాడీస్ ఇంజక్షన్లను వాడటం, కిక్ అండ్ కిల్ లాంటి అత్యాధునిక వైద్య విధానాన్ని అనుసరించడం వంటివాటివల్ల ఈ వ్యాధిని అదుపులో ఉంచవచ్చని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారన్నారు. ఎయిడ్స్ వైరస్ శరీరంలో చేరితే.. అది మనుషుల వ్యాధి నిరోధక శక్తిని తగ్గించేస్తుంది. అందువల్ల ఈ వ్యాధి సోకిన వారు.. ఇమ్యూనిటీని పెంచుకునేందుకు ప్రయత్నిస్తారు. అందుకు తగిన మందులు వాడుతూ.. ఎక్కువ కాలం జీవించేందుకు ప్రయత్నిస్తారు. అనుకోకుండా ఈ వైరస్ సోకిన వారు.. భయపడాల్సిన పనిలేదు. మందులు వాడుతూ.. డాక్టర్ల సలహాలు పాటిస్తూ.. ఎప్పట్లాగే జీవించవచ్చని నిపుణులు సూచిస్తున్నారని. ఏ కాలంలో నైనా వైవాహిక వ్యవస్థలో నైతిక విలువలు పాటించడం ద్వారా ఈ వ్యాధిని 90శాతం వరకు అరికట్టవచ్చునన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన పోట్ల గోవింద్



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 1**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం సిద్దినపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.పుల్లల చెరువు మండల టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నుంచే పింఛన్ పంపిణీ కార్యక్రమం సందడిగా సాగింది. అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక టీడీపీ నాయకులు కలిసి గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పింఛన్లను అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పింఛన్ పంపిణీలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్లు అందించబడుతున్నాయని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.వృద్దులు, వితంతువులకు నాలుగు వేల రూపాయలు, వికలాంగులకు ఆరువేల రూపాయలు చొప్పున నేరుగా ఇంటి వద్దనే అందజేశారు.గ్రామంలోని ప్రతి లబ్ధిదారుడికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్లు చేరేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు పోట్ల గోవింద్ తెలిపారు. ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేటట్లు టీడీపీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎవో మరియదాస్, సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా మా గుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 1**



పొదిలిలో ఘనంగా మా గుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి వేడు కలు జరిగాయి. పట్ట ణంలోని బెల్లంకొండ నగర్ లో గల ఆస్తా ప్యాలెస్ లో దివంగత మాజీ పార్లమెంటు సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి వ ర్ధంతి వేడుకలు అట్ట హాసంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమారి బెల్లంకొండ సాహితీ రాయల్, కల్లూరి రవికుమార్ రెడ్డి లు మాట్లాడుతూ బాగుంట సుబ్బరామిరెడ్డి పార్లమెంటు సభ్యునిగా చేసిన సేవలను వివరించారు. సమాజ సేవ కోసం, పేద వర్గాల అభ్యున్నతి కోసం మాగుంట సుబ్బరామిరెడ్డి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జి భార్గవ నాయుడు, కుమారి మద్దుల బన్నీ, ఎం లక్ష్మీ కుమారి, షేక్ రఫీ, ఎం జ్యోత్స్న, టి వెంకటేశ్వర్లు, ఐ వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాగుంట చేసిన సేవలు ఎనలేనివి

## - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 01**
మాజీ ఎంపీ దివంగత మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని, ఆయన తన చివరి శ్వాస వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కొనియాడారు. మాగుంట సుబ్బరామిరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం నాడు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత తో కలిసి ఒంగోలు అద్దంకి బస్టాండ్ లో సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి మంత్రి డా. స్వామి నివాళులర్పించారు. అనంతరం పీవీఆర్ బాయ్స్ హై స్కూల్ లో జరిగిన సుబ్బరామిరెడ్డి వర్ధంతి సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా మాగుంట సుబ్బరామిరెడ్డి ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సుబ్బరామిరెడ్డి పాటుపడ్డారన్నారు. విద్యాసంస్థలు నెలకొల్పి ఈ ప్రాంతంలోని పేదలకు విద్యనందించారని, ఆయన చివరి శ్వాస వరకు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజహితం కోసం పాటుపడ్డారన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధిపై మాగుంట కుటుంబం చెరగని ముద్ర వేసిందని, అందుకే నేటికీ జిల్లాలో ఆ కుటుంబానికి ప్రజా ఆదరణ ఉందని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# నూతన ఫించన్ పంపిణీ చేసిన గ్రామపార్టీ అధ్యక్షులు నరేష్.



**ఉలవపాడు, పెన్ పవర్, డిసెంబరు 01:**
మండలంలోని వీరేపల్లి పంచాయతీలో నూతనంగా మంజూరు అయిన వృద్ధాప్య ఫించన్ ను స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్ వర్మ సోమవారం పంపిణీ చేశారు. వీరేపల్లి గ్రామ ఎస్.సీ కాలనీకి చెందిన మర్లపాటి కృపమ్మ కు నూతన ఎన్టీఆర్ భరోసా ఫించన్ మంజూరు కావడంతో గ్రామ పార్టీ అధ్యక్షులు స్వయంగా వృద్ధురాలు ఇంటికివెళ్లి ఫించన్ ను అందజేశారు. ఈ సందర్భంగా పించనుదారు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మర్లపాటి హైజాక్ రాజు, నీటి సంగం డైరెక్టర్ ఎండ్లూరి సురేంద్ర, తెలుగు యువత అభిషేక్, గుండెమడుగుల లతానియేలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి



**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 1**
రైతులు తాను సాగు చేసిన పంటల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కోరారు. సోమవారం నాడు ఆయన మండలంలోని ఉప్పలపాడు, ఏలూరు గ్రామాల్లో రైతులు సాగుచేసిన కంది, వరి తదితర పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి దిత్వా తుఫాన్ వల్ల పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసులు రెడ్డి తో పాటు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో చురుగ్గా పెన్షన్ల పంపిణీ



**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 1**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం నాడు పొదిలిలో చురుగ్గా జరిగింది. సచివాలయాలకు చెందిన అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండే అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులకు కూడా పెన్షనర్ల ఇండ్ల వద్దకు వెళ్లి వారికే పెన్షన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే పేదలైన పెన్షనర్ల కు నగదు అందజేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఆర్థిక అవసరాలకు పెన్షన్ నగదు ఎంతగానో ఉపయోగపడుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, ఎంతో పటిష్టంగా అమలు చేయడం సంతోషదాయకమన్నారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**ఉలవపాడు, పెన్ పవర్, డిసెంబరు 01**
స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలమేరకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరేపల్లి పంచాయితీలోని ఎస్టీకాలనీ నందు నూతనంగా మంజూరు అయిన పింఛన్ ను స్థానిక టీడీపీ నాయకులు కాకర్లపూడి ఆదినారాయణరాజు, మోదుగుల గురవయ్య, ఏపీ మోడల్ స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ తాటితోటి ప్రభాకర్ లు స్వయంగా వృద్ధురాలు ఇంటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా నూతన ఫించన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కళ్యాణి, స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముమ్మరంగా సాగిన సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమం

## పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గ్రామ సచివాలయాల సిబ్బంది.

**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 1**
కొమరోలు మండలంలో సోమవారం సామాజిక పెన్షన్ల పంపిణీ ముమ్మరంగా సాగింది. డిసెంబర్ మాసానికి సంబంధించిన పెన్షన్ల కార్యక్రమం సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో వృద్ధాప్యపు ,వితంతు, వికలాంగులు, మంచాలకు పరిమితమై ఉన్న దీర్ఘకాలిక వికలాంగులు మొత్తం 5,542 మంది అధికారికంగా ఉండగా ,వారికి డిసెంబర్ మాసానికి సంబంధించి పెన్షన్లు పంపిణీ చేయుటకు ప్రభుత్వం కొమరోలు మండలానికి 2 కోట్ల, 50 లక్షల, 69 వేల రూపాయలు మంజూరు చేసిందని ఎంపీడీవో సత్యం తెలిపారు. సదరు నగదును గ్రామ సచివాలయాల సిబ్బంది శనివారమే బ్యాంకుల ద్వారా డ్రా చేసుకుని పంపిణీ సిద్ధంగా ఉంచుకున్నారు .ఇక సోమవారం ఉదయం గ్రామ సచివాలయాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టారు. ఆ కార్యక్రమాలలో ఎంపీడీవో సాని కొమ్ము సత్యం, డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు , తదితర అధికారులు పాల్గొని పర్యవేక్షించారు .ఆ సందర్భంగా గ్రామ సచివాలయాల సిబ్బందికి, పెన్షన్ దారులకు పలు సూచన సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో సానికొమ్ము సత్యం మండలంలోని గ్రామాలలో పర్యటించి సామాజిక పెన్షన్ల కార్యక్రమాలను పర్యవేక్షించారు. సోమవారం



సాయంత్రానికి 98% పెన్షన్ల కార్యక్రమం జరిగిందని, గ్రామాలలో అందుబాటులో లేని లబ్ధిదారులకు మంగళవారం పెన్షన్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సత్యం తెలిపారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు - పండుగ వాతావరణంలో పెన్షన్లు పంపిణీ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 01**
పేదల సంక్షేమమే లక్ష్యంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. సోమవారం ఒంగోలు నగరంలోని 12వ డివిజన్ రంగు తోటలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్దిదారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఫించన్ నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ, రాష్ట్రం లో ఆర్ధిక ఇబ్బందులు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2,83,200 మందికి ప్రతి నెలా 124.74 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తుండగా, రాష్ట్రంలో సుమారు 63 లక్షల మంది పేదలకు 2,722 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే దామచర్ల వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సంక్షేమ ప్రభుత్వాన్ని నడుపుతూ ముందుకు సాగుతున్నారని చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్ పర్సన్ (ఒడా) షేక్ రియాజ్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, ఒంగోలు నగర టిడిపి మాజీ అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, షేక్. కఫిల్ బాషా, 12వ డివిజన్ కార్పొరేటర్ అంబూరి శ్రీనివాసరావు, నండూరి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నియమా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

## మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు




**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ డిసెంబర్ 1**
కళాశాలలు,స్కూల్ బస్సులు నియమ నిబంధనలు పాటించాలని లేకుంటే సీజ్ చేస్తామని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు హెచ్చరించారు. మార్కాపురం లో రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల, కళాశాలకు చెందిన బస్సులను సోమవారం విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు మాట్లాడుతూ 2019 అక్టోబర్ 1వ తేదీ తర్వాత నుండి వచ్చిన మోడల్ స్కూల్ బస్సుల ఇంజన్ లకు తప్పనిసరిగా ఎఫ్.డి.ఎస్.ఎస్ బిగించి ఉండాలని, లేకుంటే బస్సులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు అన్ని ప్రైవేటు విద్యాసంస్థల బస్సులను తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. నియమ నిబంధనలు పాటించకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే సహించేది లేదన్నారు. అనంతరం డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.పాఠశాలల బస్సులు అనుసరించాల్సిన భద్రతా ప్రమాణాలు, ఎంవీ చట్టం, బస్సు బాడీకోడ్ల ప్రకారం పాటించబడుతున్నాయా అనే అంశాలను పరిశీలించినట్లు చెప్పారు. పరిశీలనలో ఫైర్ అలారం, డిటెక్షన్ సిస్టం, అత్యవసర ద్వారాలు, స్పీడ్ గవర్నర్లు, ఫైర్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా అనే అంశాలు ప్రధానంగా తనిఖీ చేశామన్నారు. పది రోజులలో వివరణ ఇవ్వాలని లేకుండా సిజ్ చేస్తామని ఆయన అన్నారు.బస్సుల భద్రతలో పాఠశాలల,కళాశాలల నిర్వాహకులు కూడా సమాన బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. యాజమాన్యాలు నిత్యం బస్సుల పరిస్థితులపై సమీక్షించాలని సూచించారు. విద్యార్థుల ప్రాణ భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎటువంటి నిర్లక్ష్యం సహించమన్నారు. ఈ తనిఖీలలో ఆయనతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విహారయాత్రకు తరలి వెళ్లిన విద్యార్థులు

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 1**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీ.ఎం.శ్రీ దిరిశవంచ విద్యార్థులు ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా యాగంటి, బెలూన్ గుహలు, అరకు రిజర్వాయర్, మహానంది విహారయాత్రకు ప్రధానోపాధ్యాయులు కే మాధవ శర్మ నేతృత్వంలో తరలి వెళ్లారు. యాగంటి క్షేత్ర విశిష్టత, బెలూన్ గుహలు ఏర్పడిన విధానము గురించి ప్రధానోపాధ్యాయులు మాధవ శర్మ విద్యార్థులకు వివరించారు. అరకు రిజర్వాయర్, మహానంది క్షేత్రంల ప్రాముఖ్యత గురించి ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు చిరంజీవి విద్యార్థులకు వివరించారు. విహారయాత్రలో వందమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీరామ్ మురళి, చిరంజీవి, శంకరు ,




సునీల్, నాయబ్ రసూల్, గౌసియా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవకిని ఘనంగా సన్మానించిన అఖిలభారత వాసవి పెనుగొండ ట్రస్ట్

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 1**

అఖిలభారత శ్రీవాసవి పెనుగొండ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంగుళూరులో రాజ్ భవన్ రోడ్డులో గల కాపిటల్ హోటల్ నందు ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మెంబర్ దేవకి వెంకటేశ్వర్లును ఘనంగా సన్మానించారు. అఖిలభారత శ్రీవాసవి పెనుగొండ ట్రస్ట్ కార్యవర్గ సమావేశం ట్రస్ట్ అధ్యక్షులు డా " పిఎం గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవకి వెంకటేశ్వర్లు, కర్ణాటక ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆర్పి రవిశంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా నియమితులైన సందర్భంగా దేవకిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకి శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు



తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి, ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాల సమర్పించడం, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా జరిపించడం, అమరావతిలో ఏడు ఎకరాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం, పెనుగొండను శ్రీ వాసవి పెనుగొండ గా మార్చటం ఈకార్యక్రమాలన్నీ ఆర్యవైశ్యులకు గౌరవం తెచ్చి పెట్టే విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి దేవకి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సతీష్, ప్రధాన కార్యదర్శి కె ఆర్ కృష్ణ, కార్యదర్శి కె వి ఎస్ రాజా, కోశాధికారి ఎన్ఎస్ శ్రీనివాసమూర్తి ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

# గోకుల షెడ్ల పనులు వేగవంతం చేయాలి




**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1**

మండలంలో మంజూరైన పశువుల గోకుల షెడ్లను వేగవంతం చేయాలని డిఎల్డిఓ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులురెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గోకుల షెడ్లు మరియు తుఫాను గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు సమావేశమునకు ఎంపీడీవో వి ప్రతాపరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో 60 గోకుల షెడ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, లబ్ధిదారులు గోకుల షెడ్లు నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా సంక్రాంతి నాటికి ప్రాణం పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు అలాగే తుఫాను ప్రభావంతో వర్షాలు గాలుల ప్రభావం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మారెడ్డి, పశు వైద్య అధికారి డాక్టర్ మునీరు, ఏపీవో సుబ్బారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, మండల క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, ఉపాధి హామీ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జాఫ్లాపురంకు బస్సు సౌకర్యం


## ఫలించిన బెల్లంకొండ విజయలక్ష్మి ప్రయత్నం




**పొదిలి, పెన్ పవర్, డిసెంబర్ 1**

మండలంలోని జాఫ్లా పురం గ్రామానికి బస్సు సౌకర్యం లభించింది. సోమవారం నాడు పొదిలి డిపో నుండి ఆర్టీసీ బస్సు జాఫ్లా పురానికి వెళ్లే సౌకర్యాన్ని ఆర్టీసీ డిపో మేనేజర్ శంకరరావు కలిగించారు. పొదిలి నుండి వెళ్లే ఆర్టీసీ బస్సు పోతవరం, కంబాలపాడు గ్రామాల మీదుగా జాఫ్లాపురానికి వెళుతుంది. బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి జాఫ్లాపురం గ్రామాన్ని దత్తత స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె ఆ గ్రామాన్ని సందర్శించి అక్కడి గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు పొదిలికి వచ్చేందుకు పలు అవస్థలు పడుతుండటాన్ని గమనించారు. ఈ విషయాన్ని స్థానిక ఆర్టీసీ మేనేజర్ శంకరరావు దృష్టికి విజయలక్ష్మి తీసుకుని వెళ్లారు. దీంతో స్పందించిన ఆర్టీసీ డిఎం శంకరరావు జాఫ్లాపురానికి బస్సు సౌకర్యాన్ని కలిగించడంతోపాటు సోమవారం నుండి బస్సు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు. తమ గ్రామానికి బస్సు సౌకర్యం కలిగించడంలో విశేష కృషి చేసిన విజయలక్ష్మి, బస్సు సౌకర్యం కలిగించిన ఆర్టీసీ అధికారులకు జాఫ్లాపురం గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

# పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు



**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ సూచనలతో మండల కేంద్రంలోని సి ఎస్ పురం లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత నాయకులు, పంచాయతీ వార్డు సభ్యుడు మన్నేపల్లి కార్తీక్ నాయుడు పాల్గొని లబ్ధిదారులకు గ్రామ సచివాలయ సిబ్బంది సమక్షంలో పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**పొన్నలూరు పెన్ పవర్ డిసెంబర్ 1**

మండలంలోని కోటపాడు అగ్రహారం పంచాయతీ పరిధిలో మెడికల్ కాలేజీ ల ప్రవేటికరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది అని వై ఎస్ ఆర్ సీపీ స్టేట్ ఆర్టిఐ వింగ్ కార్యదర్శి పిల్లి తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపి నియోజకవర్గం ప్రచార కార్యదర్శి పల్నాటి వెంకటేశ్వర్లు వంగపాటి రామకృష్ణ షేక్ రసూల్ మస్తాన్ వలి ముత్తంగి మహేష్ ముత్తంగి చంద్ర సుంకేశ్వరం వెంకటేశ్వర్లు గఫుర్ రసూల్ శివశంకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ పెన్షన్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

## నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు



**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 1**

ఆర్థికసమస్యలతో సతమతమవుతున్న పేద కుటుంబాలకూ ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ ఆర్థిక భరోసా కల్పిస్తుందని, కూటమి ప్రభుత్వం పెద్ద మనసుతో అర్హులైన అందరికి ఈ అవకాశం కల్పిస్తుందని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. సోమవారం మండలంలోని గంగాపాలెంలో జరిగిన పెన్షన్లపంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని పెన్షన్ లను పంపిణి చేసారు. అయన మాట్లాడుతూ గతంలో అర్హులైన వారికీ పెన్షన్లు అందేవికాదని, అనర్హులు దొంగ పేర్లతో పెన్షన్లు దోచేసారని, పెన్షన్ కోసం పడిగాపులు పడ్డారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి ఒకటవ తారీఖున ఇంటివద్దకు పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పని చేస్తుందని, అందరు చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,వేగినాటి శ్రీనివాస్, యం డి ఓ శ్రీనివాసరావు, కందుల వెంకటరెడ్డి చలమయ్య, నాయకులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**త్రిపురాంతకం పెన్ పవర్ డిసెంబర్ 01**

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండలంలోని ఎందురివారిపాలెం గ్రామంలో సోమవారం ఒక పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గుత్తా శ్రీనివాస్ చౌదరి (చంటి) ముఖ్య అతిదిగా హాజరై లబ్దిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున అవ్వతాతలకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు,వికలాంగులకు అధిక మొత్తంలో పెన్షన్లు పెంచి ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వనిదేనని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నాడు. ఈ కార్యక్రమంలో నీటి



సంఘం ఉపాధ్యక్షులు దూదిపల్లి వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు సప్పిడి కోటేశ్వరరావు, గుత్తా సత్యనారాయణ టిడిపి కార్యకర్తలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శీలంవారిపల్లిలో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి అయ్యప్ప భక్తుల ఆధ్యాత్మికోత్సాహానికి నిలువెత్తు నిదర్శనంగా అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. స్థానిక మాలాధారణ స్వామి తీకెనం బాబురావు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కోదండ రామస్వామి దేవస్థానం ఆవరణలో శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు దేవస్థానం ఆవరణలోని అన్నదాన మండపం నందు ప్రత్యేక అలంకరణ చేసి గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వాములను మండపము నందు ఏర్పాటు చేశారు అనంతరం అర్చకులు శ్రీకృష్ణ శర్మ వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు శ్రీహరి హర పుత్ర అయ్యప్ప స్వామికి అఖండ పడిపూజ, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి అష్టోత్తర శతనామావళితో పూజలు నిర్వహించారు గురు స్వాములు అయ్యప్ప ఆంజనేయ స్వామి మాలధారణ స్వాములు గోవిందా భజనలతో అయ్యప్ప మండపం ప్రాంగణం భక్తుల హర్షద్వానాల మధ్య ఆధ్యాత్మిక సందడి నెలకొంది అనంతరం అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, మంగళహారతులు నిర్వహించారుభక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్పస్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మాలధారణ స్వాములు భజనలతో ఆలయ పరిసరాలు ఘోషలతో మార్మోగాయి. దీక్షాదారులు భక్తి పరవశంతో స్వామి సన్నిధిలో సంప్రదాయ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాలధారణ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మిని గోకులాలతో పశుపోషకులలో ఆనందం

## నియోజకవర్గటీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు

**ఆర్ సి ఇంచార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ డిసెంబర్ 1**

కూటమి ప్రభుత్వం వచ్చాక పాడి రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం మిని గోకులం షెడ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేసిందని, మిని గోకులాలతో పశు పోషకులు ఆనందంగా వున్నారని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరీక్షన్ బాబు అన్నారు. సోమవారం గంగాపాలెం గ్రామంలో పల్లే పండుగ కార్యక్రమంలొ మిని గోకులం షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం మిని గోకులాలను అనే పథకాన్ని అమలు చేస్తే,వాటిని వైస్సార్సీపీ ప్రభుత్వం కనుమరుగు చేసిందని పాడి పరిశ్రమను దెబ్బతీసి పశు పోషకులకు,జీవాలా పెంపకం దారులకు నష్టం చేసిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా 90శాతం నిధులు, 10శాతం లబ్ధిదారులు వాటతో నిర్మాణం జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలొ ఏ యం సి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు



చిట్యాల వెంగళరెడ్డి, యంపిడిఓ శ్రీనివాసరావు,వేగినాటి శ్రీనివాస్, కందుల వెంకటరెడ్డి,చలమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం




**కందుకూరు పెన్ పవర్, డిసెంబర్ 1:**

టీ. ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)లో రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్ఎస్ఎస్ విభాగాలు సంయుక్తంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ భాగంగా ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, పోస్టర్ ప్రజెంటేషన్ రంగోలి కాంపిటీషన్స్ విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించారు. తదుపరి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఇప్పటికీ కూడా సైలెంట్ కిల్లర్ గా ఉందని విద్యార్థులందరూ ఈ విషయాలను గమనించి అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ అనూష మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి మానవ శరీర వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీస్తుందని తద్వారా మనిషి ఎయిడ్స్ వ్యాధితో పోరాడలేక ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు- కేవలం నివారణే మార్గమని సూచించారు. అవగాహన కార్యక్రమం అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ర్యాలీగా తరలి వెళ్లి పుర ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు అందరూ కలిసి మానవహారంగా ఏర్పడి ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకి సంబంధించిన నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కోటపాటి నరేష్ రాజా, డాక్టర్ కె.వి పద్మావతి, డాక్టర్ పి రాజగోపాల్ బాబు ఇతర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంగమ్మకు ఎమ్ఎల్ఏ నివాళి



**సి ఎస్ పురం, పెన్ పవర్ డిసెంబర్ 1**

మండలంలోని శీలం వారి పల్లి గ్రామానికి చెందిన విశ్రాంత స్పెషల్ కలెక్టర్ పిడుగు బాబురావు తల్లి మంగమ్మ మృతి చెందారు ఆమె మృతదేహాన్ని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరామర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్ సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, కోవిలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు అమడసాని బాలకేశవరెడ్డి, బొర్రాజు శ్రీనివాసులు (లాయర్)పాలపర్తి నారాయణరావు తదితరులు నివాళులర్పించారు.

# ఘనంగా ఏ1 గ్లోబల్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ డిసెంబర్ 1**

వైసీపీ రాష్ట్ర సెక్రటరీ, ఏపి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీభేగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు గుంటక వెంకట అంజిరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదలు విద్యను అభ్యసించాలని దృక్పథంతో విద్యాసంస్థలను స్థాపించి ఎందరో విద్య విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్దారని అన్నారు. ఆయన చారిటబుల్ ట్రస్టును స్థాపించి పలు సేవా కార్యక్రమాలను చేస్తుండడం సంతోషకరమన్నారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అంజిరెడ్డి ఆకాంక్షించారు.

# మానవత్వం చాటిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్

## - మహిళ మృతదేహం అంత్యక్రియలకు

## 38 వేల రూపాయలు సహాయంగా అందజేత

**కలెక్టరేట్ ఒంగోలు ,పెన్ పవర్ డిసెంబర్ 01**




కందుకూరులో రిక్షా కార్మికుడి గా జీవనం సాగిస్తున్న యోహాను భార్య జాను అనారోగ్యం పారినపడి ఒంగోలులోని రిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందినది. సొంతూరు కి తీసుకుని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించే ఆర్థిక స్తోమత లేక గత నాలుగు రోజులుగా మృతదేహం రిమ్స్ హాస్పిటల్ లోని మార్చురీ లోనే ఉంది. స్థానికుల ద్వారా మీడియా ద్వారా సంగతిని తెలుసుకున్న సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సర్దార్ భాష స్పందించారు యోహానును కలిసి సమస్యను తెలుసుకొని పెద్ద మనసును చాటుకున్నారు. దాతల సహకారంతో అంత్యక్రియలతో పాటు యోహాను ఉపాధికి అవసరమైన రూ.38 వేలు ఆర్థిక సహాయాన్ని సర్దార్ బాషా అందించి మానవతను చాటుకున్నారు.

# గిద్దలూరు కాపు సంఘ అధ్యక్షుడిగా కమతం శ్రీనివాసులు

## కాపుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఏకగ్రీవంగా కాపు సంఘ అధ్యక్షుని ఎన్నిక



**గిద్దలూరు పెన్ పవర్ డిసెంబర్1**

గిద్దలూరు మండల కాపు సంఘం అధ్యక్షుడిగా కమతం శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు సోమవారం పట్టణం లోని కాపు సంఘ భవనంలో నిర్వ హించిన సమావేశంలో ఆ సంఘ సభ్యులు సంఘ అధ్యక్షునిగా కమతం శ్రీనివాసులుని, కార్యదర్శిగా గుడుగుంట్ల నరసింహారావుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కమతం శ్రీనివాసులు మాట్లాడుతూ కాపు కులస్తుల ఆర్థిక, సామా జిక, ఎదుగుదలకు, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. దీంతోపాటు కాపు సంఘం బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకుం టానన్నారు. అనంతరంకాపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కమతం శ్రీనివాసులు ను పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

# భూసేకరణకు అంతే లేదా...

**విజయవాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**
ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.మొదటి దశలో ఇచ్చిన
భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్పయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తు1 న్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

**తప్పు పడుతున్న వైసీపీ, కాంగ్రెస్**

అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్ వద్దని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల స్పష్టం చేసారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా జరుగుతోందన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు.. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉందన్నారు. 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు. 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసారు. అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నారని.. అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నరని మండిపడ్డారు. అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా అని ప్రశ్నించారు. 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు.. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు. రెండో విడత భూములు ఇవ్వక పోతే.. అమరావతి రాజధాని కాదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. మొదటి దశ భూములకు విలువ ఉండాలి అంటే రెండో విడత ఇవ్వాలి అనడం దుర్మార్గమన్నారు. రెండో విడత భూములు ఇవ్వకపోతే రాజధాని నిర్మాణం జరగదా ? 29 వేల మంది రైతులు మిమ్మల్ని ఏమనుకోవాలి ? మంత్రి నారాయణ కేవలం 700 వందల ఎకరాలు మాత్రమే మిగిలింది అని చెప్పారట .. 54 వేల ఎకరాల్లో 700 ఎకరాలు మిగలడం ఏంటని ప్రశ్నించారు. చేసిన భూ కేటాయింపులకు ఎంత ఆదాయం...ఎన్ని ఉద్యోగాలు వస్తాయి ? ఈ వివరాలు అన్ని ఎందుకు దాచి పెడుతున్నారో చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఒలంపిక్స్ నిర్వహించిన బీజింగ్,లండన్ దేశాల్లో చూస్తే 150 ఎకరాల్లో దాటలేదు. ఇక్కడ స్పోర్ట్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకో చెప్పాలన్నారు. విశాఖ %జ××% సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 13 లక్షల కోట్లు ఇందులో 90 శాతం విశాఖలోనేనని గుర్తు చేశారు. మొదటి విడత రైతులకు న్యాయం చేయని వాళ్ళు..రెండో విడత రైతులకు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అయినప్పుడు ఇన్ని లక్షల కోట్లు ఎందుకు అప్పు చేస్తున్నారు ? . సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పి భూములు ఎందుకు అమ్మాలని చూస్తున్నారు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు కూడా ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని 'మెగా సీరియల్'లా నడుపుతూ రైతుల భూములపై దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతికి అసలైన 'విలన్' చంద్రబాబు నాయుడేనన్నారు. పదేళ్ల క్రితం చంద్రబాబు 'ప్రపంచస్థాయి రాజధాని' నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, రైతులను మోసం చేశారు. ఏపీకి ప్రపంచ స్థాయి రాజధాని అవసరం లేదన్నారు. ఇప్పటికీ తొలి విడత భూములకు పూర్తిగా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదన్నారు. రైతులు అడిగితే అధికారులు అవమానపరుస్తున్నారు. 18 నెలల్లో రాజధాని ప్రాంతంలో తట్టెడు మట్టి ఎత్తలేదని అంబటి ఆరోపించారు. అమరావతిలో ఒక్క శాశ్వత భవనం కూడా లేదని, చంద్రబాబు నిర్మించినవన్నీ తాత్కాలికమేనని అంబటి రాంబాబు చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే భూముల ధరలు పెరుగుతాయని ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు

# రోడ్డు భద్రత పట్ల విద్యార్థులకు అవగాహన అవసరం

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ డిసెంబర్ 01**




హర్షిణి జూనియర్ కళాశాలలో రవాణాశాఖ, ఆధ్వర్యంలో సోమవారం రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోటార్ వాహన శాఖ అధికారి కె జయ ప్రకాష్ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, మోటార్ వాహన చట్టాలు, యువతలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లు, ఆరోగ్యంతో కూడిన సురక్షిత ప్రయాణం అనే అంశాలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అంటే చట్టాన్ని పాటించడం అంటే మన ప్రాణాన్ని, మన కుటుంబాన్ని, సమాజాన్ని రక్షించుకునే జీవన విధానం అని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, మొబైల్ ఉపయోగించడం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సీట్ బెల్ట్ లేకుండా కారులో ప్రయాణం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై విధించే జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్సిసి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రతి లబ్ధిదారునికి న్యాయం చేయడమే మా లక్ష్యం

## కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్

**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ డిసెంబర్ 1**



ప్రతి పేదవాడికి అవసరమైన ప్రతి వ్యక్తికి సహాయం అందేలా చూడటం తమ ప్రభుత్వ ధ్యేయమని, సామాజిక న్యాయం సాధనలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ అన్నారు. పట్టణంలోని 33 వ వార్డులో సోమవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి అవ్వ తాతలకు, దివ్యాంగులకు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ తాతలు, దివ్యాంగులు ఇబ్బందులను గుర్తించి మాట తప్పని మడమతిప్పని నాయకుడు అని అన్నారు. మేనిఫెస్టో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ పెంపు అవ్వతాతలకు ఆసరాగా ఉందని అన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తారీకు ప్రతి ఇంటికి వెళ్లి అవ్వ తాతల యోగక్షేమాలు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చలవాది వెంకటేశ్వర్లు, చౌదరి వెంకటేశ్వర్లు, కందుల రాజశేఖర్ రెడ్డి, ఏరువా శివారెడ్డి, , చిట్యాల వెంకటరెడ్డి, అల్లూరయ్య షేక్. భాష తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత.. భగవంతుడు ప్రసాదించిన దివ్య వరం

**కార్పొరేషన్ పెన్ పవర్ ,ఒంగోలు డిసెంబర్ 01**




ప్రకాశం జిల్లా వైఖానస సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులు పర్యవేక్షణలో సోమవారం గీతా జయంతి వేడుకలను స్థానిక సంస్థ కార్యాలయం భవనంలో ఘనంగా నిర్వహించారు. నారాయణం రమణ దీక్షితులు ఆధ్వర్యంలో డాక్టర్ కేశవాచార్యులు పర్యవేక్షణలో గీతా జ్ఞాన యజ్ఞం జరిగింది. పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆధ్యాత్మిక ఉపన్యాసకులు మాజేటి వెంకటసుబ్బయ్య శాస్త్రి భగవద్గీత ప్రాశస్త్యం గురించి చక్కగా ఉపన్యసించారు. సాయి నాట్య కళాభారతి సంస్థ కళాకారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రకాశం జిల్లా వైఖానస సంఘం నిర్వాహకులు డాక్టర్ కేశవాచార్యులు , డాక్టర్ గంజాం శ్రీనివాసమూర్తి, ఆత్రేయ, బి.రాంబాబు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉపన్యాసకులు ఎంవీఎస్ శాస్త్రి తోపాటు నృత్య కళాకారులను సత్కరించారు. వైఖానస ఆశ్రమ భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహకారం అందజేయాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు



**పుల్లల చెరువు పెన్ పవర్ డిసెంబర్ 1**

మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా పుల్లల చెరువు మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు జీవి గురునాథం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గురునాథం మాట్లాడుతూ భగవద్గీత మత గ్రంథం కాదు అది మనిషి జీవనాన్ని సన్మార్గంలో నడిపించే శాశ్వత జ్ఞాననిధి అని పేర్కొన్నారు. శ్రీకృష్ణ భగవానుడు అర్జునునికి గీతోపదేశం చేసిన రోజు ఇదేనని, గీతా జయంతి నాడు గీతాపారాయణం చేయడం వలన మనసుకు ప్రశాంతి, జీవనానికి దిశ లభిస్తాయని వివరించారు. కొందరి పాఠాంతరం ప్రకారం కార్తీక బహుళ అమావాస్యనూ గీతా జయంతిగానే భావించే సంప్రదాయం ఉందని తెలిపారు.మానవ స్వరూప జ్ఞానాన్ని అందించి, భగవంతుని తాత్త్వికతను వివరిస్తూ, ప్రతి వ్యక్తికి అతని స్థాయికి అనుగుణంగా సాధనలను సూచించే గ్రంథం గీత" అని అన్నారు. ఆధునిక యుగంలో ఉద్భవిస్తున్న అనేక సందేహాలు, చర్చలకు కూడా సమాధానాలు భగవద్గీతలోనే లభిస్తాయని గుర్తుచేశారు. సుమారు 6000 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ మహాగ్రంథం యుగాల తరబడి మానవజాతికి మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు వడ్లమాను సుబ్రమణ్య చారి, కమిటీ సభ్యులు గోపవరపు చెన్నకేశవులు, గోపవరపు అనిల్, వడ్లమాని అనిల్ ఆచార్య, గుంటూరు శ్రీనివాసచారి, కనక రత్నాచారి, చింతలచెరువు రాములు, వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు కలిసి గీతా సారాంశాన్ని పఠిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.

# యుటిఎఫ్ కార్యాలయంలో పదవ తరగతి టెస్ట్ పేపర్ ఆవిష్కరణ

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 1**

స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో యుటిఎఫ్ అకాడమిక్ సెల్ తయారుచేసిన పదవ తరగతి టెస్ట్ పేపర్లను మండల విద్యాశాఖ అధికారులు రామిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు, యుటిఎఫ్ సీనియర్ కామ్రేడ్స్ మీగడ వెంకటేశ్వరరెడ్డి, కే కృష్ణమూర్తి ఆవిష్కరించారు. యూటీఎఫ్ వారి ఎస్ఎస్సి టెస్ట్ పేపర్లు విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు ఎంతో ఉపకరిస్తున్నాయని, విద్యార్థులు సులభతారంగా పరీక్షలు పాస్ కావడానికి ఉపకరిస్తున్నాయని అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిబి కలిగినటువంటి ఉపాధ్యాయులచే ఈ టెస్ట్ పేపర్లు తయారు చేయబడినవని రాబోవు పరీక్షల్లో అత్యంత ముఖ్యమైన ప్రశ్నలను ఈ టెస్ట్ పేపర్ల నందు పొందుపరచడం జరిగిందని వీటిని చదవటం ద్వారా ఎక్కువ మార్కులు పొందటానికి అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాధవ శర్మ, కోటిరెడ్డి, శ్రీనివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాజారహంతుల్లా, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం రాము, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ జడ్ రమణయ్య, పి నరసింహం, శేషగిరి బ్రహ్మయ్య, జిలాని, మురళి మాధవరావు నాలుగు మండలాల సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పిఠాపురంలో నిండా మునిగిన అధికారులు

**కాకినాడ, డిసెంబర్ 1, పెన్ పవర్:**
పిఠాపురం మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం.. వైసీపీ నేతల మాటలు విని నిండా మునిగారా..?ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించింది ప్రభుత్వం.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ చేసిన అధికారులకు అక్రమాల దోపిడీ బట్టబయలయ్యింది.. దీంట్లో భాగంగా కొందరు అధికారులపై చర్యలకు ఉపక్రమించారు ఉన్నతాధికారులు.. పిఠాపురం మున్సిపాలిటీలో గత పాలకులను నమ్మి పనిచేసిన పాపానికి కొంత మంది అధికారులు నిండా మునిగిపోయిన పరిస్తితి కనిపిస్తోంది.. పిఠాపురం మున్సిపాల్టీలో గతంలో ఇక్కడ పనిచే సిన ఇద్దరు డీఈలతోపాటు, ముగ్గురు ఏఈలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అధి కారులు ఇచ్చిన నివేదికపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన పాపాలకు ఇప్పుడు అధికారులు బలవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది.పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతికి అంతే లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.. చేయని పనులకు బిల్లులు పెట్టుకుని దోపిడీ పర్వానికి పాల్పడ్డారని ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాధులు లేని పరిస్థితి కనిపించింది.. వేయని తాగునీటి పైపులైను వేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం, వేయని రోడ్లు వేశామని బిల్లులు సృష్టించి కాజేయడం వంటి ఆరోపణలు ఇక్కడ పనిచేసిన అధికారులపై తీవ్రంగా ఉంది.. వైసీపీ పాలనలో పిఠాపురం మున్సిపాల్టీలో 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబందించి జరిగిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ.7 కోట్ల నిధులు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తగా ఆ ఆరోపణలు, ఫిర్యాదులు అన్నీ




బుట్టదాఖలు అయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, పైగా పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలిచాక అందరిలోనూ భయం మొదలయ్యింది.. పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పేరిట అనేక అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. వీటిలో ముఖ్యంగా జగ్గయ్యచెరువు కాలనీ, డ్రైవర్స్ కాలనీతోపాటు, మాధవపురం రోడ్డులోని మున్సిపాల్టీకి చెందిన ప్రాంతంలో జరిగిన పనుల్లో లోని భారీ అవకతవకలను విజిలెన్స్ అధికారుల కమిటీ గుర్తించింది. గుడ్డిగా పనులు చేసి, బిల్లులు మంజూరు చేసారని. అన్ని తెలిసి అధికారులు వ్యవహరించారని నిర్ధారించింది. ఏకంగా రూ.30 లక్షల నిధులకు అసలు పనులు జరగలేదని, అయినప్పటికీ ఆ నిధులను డ్రా చేసినట్లు తేల్చింది. వీటితోపాటు పనులు నాసిరకం, ఇష్టానుసారంగా నిధుల దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ లో స్పష్టం చేసింది. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1339 ని విడుదల చేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.పిఠాపురం మున్సిపాల్టీలో డీఈలుగా పనిచేసిన భవానీ శంకర్, ఎమ్.టి.హుస్సేన్ పాటు, ఏఈలుగా పనిచేసిన వంశీ అభిషేక్, నరసింహ రావు, రత్నవల్లిలపై ప్రభుత్వం చర్యలకు ఆదే శించింది. వీరు పనిచేసిన కాలంలో జరిగిన పనుల్లో భారీ అవకతలను విజిలెన్స్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. 184 పేజీలతో కూడిన ఆ నివేదికతో కలిపి ప్రభుత్వం అధికారులపై చర్యలు తీసుకోవాలని తాజాగా జీవో జారీ చేసింది. ఆరోపణలను ఎదుర్కొంటున్న ఈ అధికారులంతా ప్రస్తుతం వేరే చోట్ల పనిచేస్తున్నారు.అప్పట్లో పిఠా పురంలో ఉన్న వైసీపీ నేతల అండతో వీరంతా ఇష్టా నుసారంగా అవకతవకలకు ఆజ్యం పోశారు. ముఖ్యంగా వైసీపీ అనుకూల కాంట్రాక్టర్లకు మేలు చేసేందుకు గు గుడ్డిగా ఎమ్ బుక్ లను చేయడం. బిల్లులు డ్రా చేసేందుకు అనుకూలంగా సంతకాలు చేశారు. జరగని పనులకు కూడా జరిగినట్లుగా చూపించి నిధులు డ్రా చేసి అడ్డంగా బుక్కయ్యారు. గతంలో దీనిపై పిఠాపురం టీడీపీ కౌన్సిలర్లు పలుమార్లు కౌన్సిల్ సమావేశాల్లో చర్చించడం, అధికారుల దృష్టికి తీసుకెళ్లడం చేసినప్పటికీ, అప్పట్లో వైసీపీ అండతో వీరంతా లెక్క చేయకుండా పని చేశారు. ప్రస్తుతం ఆ పర్యవసనాలను ఎదుర్కొంటున్నారంటున్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం మన బాధ్యత




**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, డిసెంబర్ 1**

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవమును పురస్కరించుకొని సోమవారం పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఐసిటిసి, న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కనిగిరి డిప్యూటీ డిఎంఎచ్ఓ డాక్టర్ సృజన మాట్లాడుతూ ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని అన్నారు. హెచ్ఐవి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, హెచ్ఐవి బాధితుల పట్ల మానవతా దృక్పథం, హెచ్ఐవి బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు వంటి వాటిపై వివరించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల చులకన ఉండరాదని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధులు తగిన వైద్య చికిత్సలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు స్వచ్ఛంద సంస్థలతోపాటు హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు ఎయిడ్స్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఎయిడ్స్ నివారణ నియంత్రణపై ప్రజల అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. హెచ్ఐవి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కనిగిరి కమ్యూనిటీ వైద్యశాల సూపరేడెంట్ డాక్టర్ సుబ్బయ్య, డాక్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉచిత మరియు గోప్యమైన హెచ్ఐవి సలహా మరియు పరీక్ష కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో ఐసిటిసి కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. అనంతరం మానవహారం నిర్వహించి ఎయిడ్స్ నిర్మూలన కొరకు బాధ్యత తీసుకోని కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. ప్రియర్శా నందా, డా. వెంకట ఫణి కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, టిబి యూనిట్ సూపర్ వైజర్ వై. బాబురావు, మలేరియా అధికారి రామాంజనేయులు, లెప్రసీ పారా మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గిల్ కారణంగానే ఆలస్యం.. సౌతాఫ్రికాతో టీ20 సిరీస్‌కు భారత జట్టు ప్రకటన ఎప్పుడంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ప్రస్తుతం సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ ఆడుతూ బిజీగా ఉంది. మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ముగిసిన తర్వాత సఫారీలతో 5టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది. మరో వారం రోజుల్లో సిరీస్ స్టార్ట్ కానుంది. అయితే టీమిండియా స్క్వాడ్ ను సెలక్టర్లు ఇంకా ప్రకటించలేదు. రిపోర్ట్స్ ప్రకారం టీమిండియా వన్డే, టెస్ట్ కెప్టెన్ శుభమాన్ గిల్ కోసం టీ20 స్క్వాడ్ ఆలస్యం అవుతున్నట్టు తెలుస్తోంది. గిల్ వేగంగా కోలుకుంటున్నాడు. మరో రెండు నెలల్లో టీ20 వరల్డ్ కప్ ప్రారంభం కానుండడంతో గిల్ ను బీసీసీఐ ఖచ్చితంగా సౌతాఫ్రికాతో టీ20 సిరీస్ లో ఆడించే ఉదేశ్యంలో ఉన్నట్టు టాక్. మంగళవారం (డిసెంబర్ 2) భారత టీ20 జట్టును ప్రకటించే అవకాశం ఉంది. సౌతాఫ్రికాతో మెడ నొప్పి కారణంగా తొలి టెస్ట్ మధ్యలోనే వెళ్లిపోయిన గిల్..ఆ తర్వాత జరిగిన రెండో టెస్టుకు దూరమయ్యాడు. మెడ గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడంతో ప్రస్తుతం సౌతాఫ్రికాతో జరుగుతున్న వన్డే సిరీస్ లోనూ గిల్ ను ఎంపిక చేయలేదు. వస్తున్న సమాచార ప్రకారం గిల్ ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో సౌతాఫ్రికాతో జరగబోయే 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ కు గిల్ బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గిల్ కారణంగానే టీ20 స్క్వాడ్ ఆలస్యం అయినట్టు సమాచారం. తాజాగా బీసీసీఐ అధికారి ఒకరు గిల్ గాయంపై అప్ డేట్ ఇచ్చారు. "ప్రస్తుతానికి గిల్ బాగున్నాడు. ు
గిల్ కోల్‌కతా నుండి గౌహతి, గౌహతి నుండి ముంబై, ముంబై నుండి చండీగఢ్.. ఇప్పుడు చండీగఢ్ నుండి బెంగళూరు వరకు ఎలాంటి అసౌకర్యం లేకుండా విమానాలలో ప్రయాణించాడు. ప్రస్తుతం అతన్ని జట్టులోకి తీసుకొని రావడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. అలాగని గిల్ ను తొందర పెట్టట్లేదు. అతను 100% ఫిట్ నెస్ సాధిస్తేనే సౌతాఫ్రికాతో సిరీస్ కు అందుబాటులో ఉంటాడు. అతను ఒక ముఖ్యమైన ఆల్-ఫార్మాట్ ఆటగాడు. అతను త్వరగా ఫిట్ నెస్ సాధించి సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాను. అని బీసీసీఐ అధికారి ఒకరు చెప్పారు.

**డిసెంబర్ 9 నుంచి టీ20 సిరీస్:**

వన్డే సిరీస్ తర్వాత భారత జట్టు టీ20 సిరీస్ ఆడనుంది. డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. డిసెంబర్ 9న కటక్ వేదికగా తొలి టీ20.. డిసెంబర్ 11 న్యూ చండీగఢ్ వేదికగా రెండో టీ20.. డిసెంబర్ 14న ధర్మశాల వేదికగా మూడో టీ20.. డిసెంబర్ 17న లక్నో వేదికగా నాలుగో టీ20.. డిసెంబర్ 19న అహ్మదాబాద్ లో ఐదో టీ20 జరుగుతాయి. టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.

# బీసీసీఐకి బిగ్ టెన్షన్.. డ్రెస్సింగ్ రూమ్‌లో గంభీర్‌ను పట్టించుకోని రోహిత్, కోహ్లీ




**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా సీనియర్ ప్లేయర్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ కూడా భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో విబేధాలు ఉన్న వార్త ఒకటి వైరల్ అవుతోంది. రోకో జోడీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించినప్పటి నుంచి డ్రెస్సింగ్ రూమ్ లో గంభీర్ తో ఈ స్టార్ ప్లేయర్లకు మంచి సాన్నిహిత్యం లేనట్టు అర్ధమవుతోంది. ఆస్ట్రేలియాతో సిరీస్ కు ముందు గంభీర్, అగార్కర్ ఇద్దరూ కూడా రోహిత్, కోహ్లీ భవిష్యత్ పై క్లారిటీ ఇవ్వలేదు. పైగా వీరిద్దరూ 2027 వన్డే వరల్డ్ కప్ వరకు కొనసాగడం కష్టమే అన్నట్టు మాట్లాడారు. అయితే వీరిద్దరూ ప్రస్తుతం సూపర్ ఫామ్ లో ఉన్నారు. గంభీర్ తో రోహిత్, కోహ్లీ ఇద్దరూ మాట్లాడినట్టు కనిపించలేదు. సౌతాఫ్రికాతో సెంచరీ చేసిన తర్వాత కోహ్లీ డ్రెస్సింగ్ రూమ్ వైపు వెళ్తూ గంభీర్ ను పట్టించుకోలేని వీడియో ఒకటి వైరల్ అవుతోంది. రోకో ఫ్యాన్స్ గంభీర్ పై సోషల్ మీడియాలో ఫైర్ అవుతున్న విధానం బీసీసీఐని టెన్షన్ కు గురి చేస్తోంది. వీరి మధ్య త్వరలోనే బీసీసీఐ మీటింగ్ ఏర్పాటు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. "గౌతమ్ గంభీర్ తో సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల మధ్య సంబంధాలు అంత బాగా లేవు. ఇద్దరు ఆటగాళ్ల భవిష్యత్తుకు సంబంధించి సమావేశం ఉండవచ్చు. రాయ్‌పూర్ లేదా విశాఖపట్నంలో ఈ మీటింగ్ జరగొచ్చు". అని రిపోర్ట్స్ చెప్పడం షాకింగ్ కు గురి చేస్తోంది. వన్డేల్లో రీ ఎంట్రీ ఇచ్చిన వీరిద్దరూ తమ ఆట తీరుతో అదరగొట్టారు. నాలుగు మ్యాచ్ ల్లో రోహిత్ ఒక సెంచరీ.. రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. మరోవైపు కోహ్లీ ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. రోకో జోడీ రిటైర్మెంట్ వార్తలకు తమ సూపర్ తో చెక్ పెట్టారు. మరోవైపు సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ వైట్ వాష్ తర్వాత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను తొలగించే ప్రతిపాదనను బీసీసీఐ తోసిపుచ్చింది. జట్టు పరివర్తన దశలో ఉన్నందున బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికి తొందరపడదని బీసీసీఐ అధికారి ఒకరు వెల్లడించారు. సెలెక్టర్లు, జట్టు మేనేజ్‌మెంట్‌తో బోర్డు చర్చలు జరుపుతుందని గంభీర్ ను తొలగించే ఆలోచన లేదని బీసీసీఐ అధికారి అన్నారు.

**హెడ్ కోచ్ గా గంభీర్ కు మిశ్రమ ఫలితాలు:**

టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ అడుగుపెట్టినప్పటి దగ్గర నుంచి భారత జట్టు టెస్టుల్లో విజయాల కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. వైట్ బాల్ ఫార్మాట్ లో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్ టైటిల్ గెలిచినా టెస్టుల్లో మాత్రం ఆశించిన స్థాయిలో రాణించలేకపోతుంది. తాజాగా సౌతాఫ్రికాతో ముగిసిన రెండో టెస్టులో ఓటమి తర్వాత గంభీర్ పై విమర్శలు ఎక్కువయ్యాయి. ఇప్పటివరకు గంభీర్ కోచ్ గా భారత జట్టు ఆరు టెస్ట్ సిరీస్ లు ఆడింది. వీటిలో రెండు గెలిచి మూడు ఓడిపోయింది. ఇంగ్లాండ్ తో జరిగిన సిరీస్ సమమైంది. గెలిచిన రెండు సిరీస్ లు కూడా బలహీనమైన బంగ్లాదేశ్, వెస్టిండీస్ లపై కావడంతో గంభీర్ హెడ్ కోచ్ గా ఇప్పటివరకు విఫలమయ్యాడనే చెప్పాలి.

# కౌల్‌ను వెనక్కి నెట్టి టాప్‌కు.. డొమెస్టిక్ క్రికెట్‌లో సన్ రైజర్స్ ఫాస్ట్ బౌలర్ ఆల్‌టైం రికార్డ్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ డొమెస్టిక్ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సౌరాష్ట్ర ఫాస్ట్ బౌలర్ జయదేవ్ ఉనద్కట్ చరిత్ర పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఉనాద్కట్ ఖాతాలో 121 వికెట్లు ఉన్నాయి. 120 వికెట్లతో సిద్ధార్థ్ కౌల్ తో సంయుక్తంగా టాప్ లో ఉన్న ఈ సౌరాష్ట్ర పేసర్.. ఆదివారం (నవంబర్ 30) ఢిల్లీతో జరిగిన మ్యాచ్ లో వికెట్ తీసుకొని అగ్రస్థానానికి చేరుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 22 పరుగులు మాత్రమే ఇచ్చి నితీష్ రాణా వికెట్ తీనుకున్నాడు. జయదేవ్ ఉనద్కత్ 121 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉండగా.. సిద్ధార్థ్ కౌల్ (120 వికెట్లు), పియూష్ చావ్లా (113 వికెట్లు), లుక్మాన్ మెరివాలా( 108 వికెట్లు) ,చామా మిలింద్ (107 వికెట్లు) వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో కొనసాగుతున్నారు. ఉనద్కత్ ఐపీఎల్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో ఈ సౌరాష్ట్ర ఫాస్ట్ బౌలర్ ను సన్ రైజర్స్ రూ.కోటి రూపాయలకు సొంతం చేసుకుంది. గత సీజన్ లో ఓవరాల్ గా 7 మ్యాచ్ లాడిన ఉనాద్కట్ 11 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. 2026 ఐపీఎల్ లో సన్ రైజర్స్ జట్టు ఈ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ ను రిటైన్ చేసుకుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఢిల్లీతో జరిగిన ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర 10 పరుగుల తేడాతో ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. యష్ ధుల్ 30 బంతుల్లో 47 పరుగులు చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. ఆ తర్వాత నితీష్ రాణా 41 బంతుల్లో 76 పరుగులు చేసిజట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఆయుష్ బదోనీ 25 బంతుల్లో 33 పరుగులు.. అనుజ్ రావత్ 8 బంతుల్లో 17 పరుగులు చేసి రాణించారు. ఛేజింగ్ లో సౌరాష్ట్ర 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 197 పరుగులు చేయగలిగింది.



# పెళ్లి తర్వాతా రకుల్ కెరీర్ ఏం మార్లేదు!



రకుల్ ప్రీత్ సింగ్ తెలుగు సినిమాలకు దూరమై నాలుగేళ్లవుతుంది.
%-%కొండపొలం%-%
తర్వాత అమ్మడు పూర్తిగా హిందీకే పరిమితమైంది. అక్కడ అవకాశాలకు కొదవలేదు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా ప్రయాణం సాగిస్తుంది. హిట్లు కంటే ఫ్లాపు లే ఎక్కువ కనిపిస్తున్నాయి. మరి నటిగానైనా మార్క్ వేసిందా? అంటే! ఆ రేంజ్ పెర్ఫార్మెన్స్ ఏ సినిమాలోనూ ఇవ్వలేదు. ఖాళీ లేకుండా సినిమాలు చేస్తుందనే మాట తప్ప? అంతకు మించి ఇప్పటి వరకూ హిందీలో రకుల్ సాధించింది ఏం లేదు.

**సక్సెస్ కు ఆమడ దూరంలో:**

గత ఏడాది ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. నిర్మాత జాగీభగ్నానీ తో ప్రేమ బంధానికి పుల్ స్టాప్ పెట్టి స్టాప్ పెట్టి ఓ ఇంటిదైంది. సాధారణంగా వివాహమైతే జీవితంలో కొత్తగా మార్పులొస్తాయంటారు. కెరీర్ మరింత గొప్పగా మారుతుందని అంటారు. కానీ రకుల్ విషయంలో అలాంటి అద్భుతాలేవి జరగలేదు. కేవలం ఛాన్సులు అందుకోవడం వరకే పరిమితమైంది తప్ప! సక్సెస్ కు మాత్రం ఇంకా దూరంలోనే ఉంది. 2026 ఫిబ్రవరికి రకుల్ కి పెళ్లై రెండేళ్లు పూర్తవుతుంది. మరి ఈ శుభ సందర్భంలో కొత్త మార్పు ఏదైనా చోటు చేసుకుంటుందేమో చూడాలి.

**ఆ సినిమా రిలీజ్ లేనట్లేనా:**

కానీ రకుల్ ప్రీత్ సింగ్ ఏడాది గ్రాఫ్ చూస్తే అవకాశాల పరంగానూ బాగా డౌన్ లో కనిపిస్తుంది. ు
ఈ ఏడాది అమ్మడు కేవలం రెండు సినిమాల్లోనే నటించింది. %-%మేరీ హాస్బెండ్ కీ బివీ%-% అనే చిత్రంలో నటించింది. అలాగే దేదే ప్యార్ దే 2 లోనూ నటించింది. ఈరెండు ఇప్పటికే రిలీజ్ అయ్యాయి. కానీ వాటి ఫలితాలు నిరాశపరిచాయి. %-%ఇండియన్ 3%-% లోనూ నటించింది. కానీ ఆ సినిమా ఇంత వరకూ రిలీజ్ కు నోచుకోలేదు. వాస్తవానికి ఏడాది ఆరంభంలోనే రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది గానీ కొత్త ఏడాది వస్తున్నా? రిలీజ్ అవ్వలేదు.

**2026 లో రకుల్ జోరు తగ్గేనా?**

దీంతో రిలీజ్ అవుతుందా? లేదా? అన్న సందేహాలు మొదలయ్యాయి. దర్శకుడు శంకర్ వరుస పరాజయాల్లో ఉన్న నేపథ్యంలో రిలీజ్ చేస్తే సక్సెస్ అవుతుందా? లేదా? అన్న ఆందోళన కూడా నిర్మాతల్ని వెంటాడుతుంది. దీంతో సినిమా ల్యాబ్ కే పరిమితమైంది. ప్రస్తుతం రకుల్ చేతిలో ఉంది ఒకే ఒక్క చిత్రం. అదే %-%పతీ పత్నీ ఔర్ వాహ్ దూ%-% అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ కూడా నత్త నడకన జరుగుతోంది. అన్ని పనులు పూర్తిచేసుకుని వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. మరి కొత్త ప్రాజెక్ట్ ల సంగతేంటి? అంటే ఆ సన్నివేశం ఎక్కడా కనిపించలేదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com